


6వ పేజీలో...

## కొత్తగూడెంలో తిరంగ ర్యాలీ

ఆపరేషన్ సిందూర్ విజయవంతం

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 19, మే 2025 | 16 పేజీలు

# మున్సిపాలిటీలలో ఆదాయం పెంపునకు.. చర్యలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

ఆదాయ వనరులను సమకూర్చుకునే పనిలో మున్సిపాలిటీలు నిమగ్నమయ్యాయి. ఆదాయం వస్తేనే మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంటుంది. ప్రస్తుతము మున్సిపాలిటీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. నిధుల లేమితో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం నుండి ఆశించిన స్థాయిలో నిధులు విడుదల కావడం లేదు. ఈ క్రమంలో మున్సిపాలిటీల పరిధిలో ఆదాయ వనరులను సమకూర్చుకునే విధానాలను ప్రవేశపెడుతున్నారు.




రాష్ట్ర ప్రభుత్వము ఆదాయ వనరులను సమకూర్చే దిశగా నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. చెత్తను సేకరించి దానిద్వారా కూడా ఆదాయాన్ని సమకూర్చుకునేలా కొత్త విధానానికి ప్రభుత్వము తెరలేపింది. దీంతో మున్సిపాలిటీలకు ఆదాయం సమకూరనుంది. చెత్త లెక్క పక్కాగా ఉండేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. మున్సిపాలిటీల పరిధిలో చెత్త పరిమాణాన్ని బట్టి పన్నులను విధించేందుకు నిర్ణయించారు.

2 లో..

- నూతన విధానాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం
- చెత్తతో ఎరువుల తయారీకి నిర్ణయం
- రహదారుల వెంట చెత్త వేస్తే కఠిన చర్యలు

# 15 మంది తహసీల్దార్ల బదిలీల ఉత్తర్వులు

**జారీ చేసిన జిల్లా కలెక్టర్**

**కొత్తగూడెం మే 18 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 15 మంది తహసిల్దార్లను బదిలిలు చేస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. దమ్మపేట తహసిల్దార్ గా భగవాన్ రెడ్డి అశ్వరావుపేటలో విధులు నిర్వహిస్తున్న కృష్ణ ప్రసాద్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో తాసిల్దారుగా వీరభద్రం నియమించారు సుజాతనగర్ కృష్ణ ప్రసాద్ నువ్వు నియమించారు ఇక్కడ ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్న శిరీషను బదిలీ చేశారు సుజాతనగర్ లో విధులు 2వ పేజీలో...



2 లో..

# మున్నేరు, పాలేరు లింక్ కెనాల్‌కు.. రూ.162.54 కోట్లు విడుదల



**ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ఖమ్మం మే 18, ప్రభాతవార్త**

వృథాగా సముద్రంలోకి వెళ్తున్న మున్నేరు వాగు వరద నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు మళ్లించడానికి మున్నేరు పాలేరు లింక్ కెనాల్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.162.54 కోట్లు విడుదల చేసిందని రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి జీవో నెంబర్ 98 ని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సముద్రంలోకి పోయే వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా మళ్లించాలన్న ఆలోచన ఈ రాష్ట్రాన్ని పదేళ్లు ఏలిన ప్రభుత్వానికి రాలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలోని ఇందిరమ్మ



## మున్సిపాలిటీలలో ఆదాయం పెంపునకు చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇప్పటికే మున్సిపాలిటీలలో పన్నులు విధించి వసూలు చేస్తున్నప్పటికీ ఇకనుంచి చెత్త పరిమాణాన్ని బట్టి కూడా పన్నులు వసూలు చేసేలా ప్రభుత్వము కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. దీంతో మున్సిపల్ అధికారులు విధానాన్ని అమలు చేసేందుకు ఫోకస్ పెట్టారు. చెత్త సేకరణకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమిస్తున్నారు. ఈ విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తే స్వచ్ఛ సర్వేక్షన్ లో మంచి ర్యాంకులు సాధించవచ్చు. తడి చెత్త, పొడి చెత్త డంపింగ్ యార్డ్లకు తరలించి వేరు చేసిన మీదట తడి చెత్తతో ఎరువులను సైతం తయారు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా మున్సిపాలిటీలలో ఘన వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు పాటించే విధంగా కసరత్తు చేస్తున్నారు. గృహాల నుండి సేకరించే చెత్త తో పాటు దుకాణాల ద్వారా వచ్చే వ్యర్థాలకు ఇకనుంచి పక్కాగా లెక్క ఉండే విధంగా అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. చెత్త పరిమాణం ఆధారంగా వాణిజ్య కేంద్రాలను విభజించేలా నిర్ణయించారు. ప్రాంతాన్ని బట్టి వాణిజ్య కేంద్రాల్లో చెత్త పరిమాణాన్ని లెక్కపెట్టి పన్ను వసూలు చేసి మున్సిపాలిటీలకు ఆదాయం వచ్చేలా కసరత్తు చేస్తున్నారు. దుకాణ సముదాయాలకు క్యూఆర్ కోడ్ అమలు చేయనున్నారు. ఉమ్మడి జిల్లాలో అన్ని మున్సిపాలిటీల లో గృహాలన్నింటికీ ఇంతకుముందే జియో ట్యాగింగ్ చేసి మ్యాపింగ్ చేశారు. నగరాలలో ఏ విధంగా అమలు చేస్తున్నారో మున్సిపాలిటీలలో వాణిజ్య ప్రాంతాల్లోని చెత్త సేకరణకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి చెత్తను లెక్కించి అందుకు అనుగుణంగా పన్నులు వేయాలని అధికారులు నిర్ణయించారు. ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న ప్రతి దుకాణాన్ని గుర్తించి జియో టాకింగ్ లో పొందుపరిచిన లెక్కల ఆధారంగా దుకాణ సముదాయాలకు క్యూఆర్ కోడ్ తో కూడిన నంబర్ కేటాయిస్తారు. స్థానికత ఆధారంగా మ్యాపింగ్ చేస్తారు. మున్సిపాలిటీల పరిధిలో సూపర్ మార్కెట్లు, దుకాణాలు, ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రైవేట్ సంస్థలు, హోటల్స్, రెస్టారెంట్స్, దాబాలు, మాంసం విక్రయ దుకాణాలకు క్యూఆర్ కోడ్ను అమర్చేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఆ తర్వాత ఏ దుకాణానికి ఎంత చెత్త వస్తుందో లెక్కలు వేసి పరిమాణాన్ని బట్టి పక్కాగా పన్ను విధిస్తారు. ఈ విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తే మున్సిపాలిటీలు స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ర్యాంకులు సాధించవచ్చు. అంతేకాకుండా ప్రధాన రహదారుల వెంట చెత్త వేయకుండా కార్యాచరణ తయారు చేస్తున్నారు. రహదారుల పక్కన చెత్త వేస్తే కఠినంగా చర్యలు తీసుకునేందుకు మున్సిపాలిటీ అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో దుకాణాల నుండి నేరుగా చెత్త సేకరణకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నారు. రోజువారీగా ఆయా వార్డుల్లో ఎంత మెట్రిక్ టన్నుల్లో చెత్త వస్తుందో అధికారులు అంచనా వేశారు. అందుకు అనుగుణంగా పన్నులు విధిస్తారు. దీంతో మున్సిపాలిటీలకు ఆదాయం వస్తుంది. ఆయా మున్సిపాలిటీలలో చెత్త పరిమాణాన్ని బట్టి పన్నులు విధించే విధానాన్ని అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. చెత్తను మురుగు కాలువల్లో వేయకుండా తడి, పొడి చెత్త డబ్బాల్లో వేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలి. వ్యాపార దుకాణాల వారు కూడా ఈ పద్ధతులను పాటించాల్సి ఉంటుంది. మున్సిపాలిటీల పరిధిలో ఆటోలు, ట్రాక్టర్ల ద్వారా సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్లకు తరలిస్తారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేస్తారు. తడి చెత్త తో ఎరువులు తయారీ చేయనున్నారు. సహజ సిద్ధంగా లభించే ఎరువులు పంట పొలాలకు ఎంతో ప్రయోజనాన్ని కల్పిస్తాయి.

ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం సహజసిద్ధమైన ఎరువులను రైతులకు అమ్మితే మున్సిపాలిటీలకు ఆదాయం వస్తుంది. తడి పొడి చెత్తను వేరువేరు డబ్బాలలో డంపింగ్ యార్డ్లకు తరలించి ఎరువుల తయారీకి కార్యాచరణ రూపొందిస్తున్నారు. గ్రామాలలో సైతం ట్రాక్టర్ ద్వారా చెత్తను డంపింగ్ యార్డ్లకు తరలిస్తున్న సంగతి తెలిసిందే. కానీ తడి పొడి చెత్తను వేరు చేసి ఎరువులను తయారు చేయడంలో అధికారులు విఫలమయ్యారు అని విమర్శలు వస్తున్నాయి.

తడి చెత్త తో ఎరువులు తయారు చేయాలంటే ప్రత్యేకమైన సిబ్బంది ఉండాలని ఎప్పటినుంచో అధికారులు, మాజీ సర్పంచులు చెబుతూ వచ్చారు. ప్రత్యేక సిబ్బంది ని నియమించకపోవడంతో గ్రామాల్లో సైతం ఎరువుల తయారీ అంతంత మాత్రమే కొనసాగింది. ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో అమలు జరగలేదు.

ప్రస్తుతము రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపాలిటీలలో మాత్రం చెత్తను పకడ్బందీగా సేకరించి తడి పొడి చెత్తను వేరు చేసి పరిమాణాన్ని బట్టి పన్ను విధించి మున్సిపాలిటీలకు ఆదాయాన్ని సమకూర్చుకునే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. సాధ్యమైనంత తొందరలో ఈ విధానాన్ని అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

## వరి కొయ్యలకు నిప్పుతో..పర్యావరణానికి వాటిల్లుతున్న నష్టం

***నడిగూడెం, మే 18, ప్రభాతవార్త:***

వానాకాలం, యాసంగి వ్యవసాయ పనులు ముగియగానే రైతులు వరి కొయ్యలను తగలబెడుతూ ఉంటారు. ఈ పద్దతి కేవలం మన రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా వరి సాగు చేసే పలు రాష్ట్రాల్లో దాదాపు ఇదే పద్ధతిని ఉపయోగించడం గమనించవచ్చు. అయితే ఈ విధంగా చెయ్యడం తో పర్యావరణానికి ,మట్టికి తీరని నష్టం వాటిల్లుతుంది. వరి సాగు చేసే హర్యానా , పంజాబ్ ప్రాంతాల్లో ఎక్కువశాతం రైతులు ఈ పద్ధతిని పాటించడం ద్వారా ఢిల్లీలో వాయుకాలుష్యం పెరగడానికి ఒక ప్రధాన కారణంగా మారుతుంది. గతంలో వరి గడ్డిని కొడవళ్ల సహాయంతో కోతలు కోసేవారు.గడ్డి అడుగుభాగం వరకు కోసి పశువులకు మేతగా వాడేవారు. అయితే ఇప్పుడు వరి కోత కోసే యంత్రాలు అందుబాటులోకి రావడం మరియు పాడి పశువుల సంఖ్య తగ్గిపోవడం వలన గడ్డి వినియోగం కూడా చాలా వరకు తగ్గిపోయింది. వరి కోత కోసే యంత్రాలు సగం ఎత్తువరకు మాత్రమే గడ్డిని కొస్తాయి. పొలంలో మిగిలిన గడ్డి దున్నే సమయంలో అడ్డుగా ఉంటుందని తగలబెట్టడం జరుగుతుంది. ఇలా చెయ్యడం ద్వారా పర్యావరణ కాలుష్యంతో పాటు, మట్టికి కూడా నష్టం వాటిల్లుతుందని శాస్త్రజ్ఞులు సూచిస్తున్నారు అని నడిగూడెం మండల వ్యవసాయ అధికారి ఆర్ దేవ ప్రసాద్ తెలియజేశారు. పొలంలో మిగిలిన వరి గడ్డిని మరియు కొయ్యలను తగలబెట్టడం ద్వారా, ముందుగా మట్టిలోని తేమ మొత్తం ఆవిరైపోతుంది.

అంతేకాకుండా పంటకు మేలు చేసే ఎన్నో జీవరాసులు కూడా నశిస్తాయి. కొయ్యలను కాల్చడం వలన మట్టి గట్టిపడుతుంది దీనివలన మట్టిని దున్నడం కష్టమవుతుంది. పంట ఆవేశాలను కాల్చినప్పుడు ఉత్పన్నమయ్యే పొగ మరియు బూడిద వాతావరణ కాలుష్యం పెరుగుతుంది. పైగా ఈ పద్దతిని ఎక్కువకాలం అనుసరిస్తే భూమిలోని కొన్ని పోషకాలు నశించే అవకాశం కూడా లేకపోలేదు, దీనివలన తరువాతి కాలంలో వేసిన పంట దిగుబడి కూడా తగ్గిపోతుంది.వరి కొయ్యల ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. ముందుగా వీటి వేర్లు భూమిని పట్టి ఉంచి నీటిని, మరియు ఇతర పోషకాలను పోనివ్వకుండా చేస్తాయి. వేర్లు మట్టిని పట్టి ఉంచడం చేత మట్టి వృథా తగ్గుతుంది. వీటిని భూమిలో కలియదున్నడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. పంట కోత కోసిన తరువాత, ఈ కొయ్యలను మరియు వరి గడ్డిని భూమిలో దున్నకోవాలి, ఇలా చెయ్యడం ద్వారా మొక్కల అవశేషాలు భూమిలో కలిసి మట్టికి అదనపు పోషకాలు అందేలా చేస్తాయి.కొయ్యలు కలియదున్నిన వెంటనే పొటాషియం ఎరువులను కలపాలి ఇలా చెయ్యడం ద్వారా సేంద్రియ ఎరువుగా మారుతుంది.

వ్యవసాయ నిపుణులు కూడా వరి కొయ్యలను కాల్చకుండా దున్నుకోవడం మంచిదని రైతులకు సూచిస్తున్నారు. కలియదున్నితే భూసారం పెరుగుతుంది, భూమిలోని సూక్ష్మజీవుల సంఖ్య కూడా పెరుగుతుంది, పర్యావరణానికి ఎటువంటి హాని ఉండదు వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

***మునగాల మే 18 ప్రభాతవార్త***

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించిన మాదిరిగానే తెలంగాణ పంచాయతీ మున్సి పల్ ఎన్నికల్లోను వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మునగాల మండలం కలకోవ లో నిర్వహించిన సంఘం మునగాల మండలం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు అనేక హామీలు ఇచ్చి వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి కి తెలంగాణలో 30 లక్షల మంది వికలాంగులు పడుతున్న బాధలు కనిపించకుండా పోవడం బాధాకరమని అన్నారు. తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించడంతోపాటు అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు వెంటనే ముందుకు రావాలని ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచడంతోపాటు ఆర్టీసీల వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు.

రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమించాలని రాష్ట్రంలో వికలాంగులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు రాష్ట్రంలో వికలాంగుల అట్రా చితి చట్టం 2016 సమర్థవంతంగా అమలు చేయాలని ఇందిరమ్మ ఇళ్లలో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయని ప్రభుత్వ అధికారులను ఉద్యోగం నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .

## మున్నేరు, పాలేరుకు లింక్ కెనాల్ కు రూ.162.54కోట్లు విడుదల

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల వృధాగా పోతున్న వరద నీటిలో సుమారు 10 టిఎంసిల వరద నీటిని పాలేరు రిజర్వాయర్ కు మళ్లించవచ్చని తెలిపారు. దీనివల్ల ఈ రిజర్వాయర్ పరిధిలో 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని ఇందులో ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ కు నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీరు, డోర్నకల్ నియోజకవర్గం పరిధిలో పది చెరువులకు సాగునీరు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతీ ఏటా వర్షాకాలంలో వస్తున్న వరద నీరు వృధా కాకుండా ఒడిసి పట్టాలనే సంకల్పంతో మున్నేరు నుంచి పాలేరుకు లింక్ కెనాల్ ను మంజూరు చేయించుకోవడం జరిగిందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు.

## 15 మంది తహసీల్దార్ల బదిలీలు ఉత్తర్వులు

**(మొదటి పేజీ తరువాయి..)**

నిర్వహిస్తున్న తహసిల్దార్ శిరీష కు బూర్గంపాడు తాసిల్దార్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు అక్కడ విధులు నిర్వహిస్తున్న వివేక్ ను బదిలీ చేశారు కరకగూడెం తాసిల్దారుగా జి ప్రతాప్ ను కలెక్టరేట్ ఏవోగా తహసిల్దార్ అనంత రామకృష్ణను బదిలీపై నియమించారు ఇప్పటివరకు కలెక్టరేట్ ఏవోగా విధులు నిర్వహించిన రమాదేవిని బదిలీ చేశారు ములకలపల్లి తహసిల్దార్ గా పుల్లారావు నగర్ జగదీశ్వర ప్రసాద్ ను నియమించారు బదిలీ చేస్తూ కలెక్టరేట్లో ఆథరైజ్డ్ ఆఫీసర్గా నియమించారు కలెక్టరేట్లో ఆథరైజ్డ్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న రాజేంద్రనాథ్ ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు భద్రాచలంలో విధులు నిర్వహిస్తున్న గనియాను బదిలీ చేస్తూ ములకలపల్లి తాసిల్దార్ గా నియమించారు నరేష్ను మణుగూరు తాసిల్దార్ గా నిర్మించారు అక్కడే తాసిల్దార్ గా నియమించారు గా ఉన్న ముత్తయ్యను అదే మండలానికి తహసిల్దార్ గా నియమించారు వెంటనే విధుల్లో చేరి రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## వెబ్ సైట్ లో ఇంటర్ హాల్ టికెట్లు

***నడిగూడెం, మే 18, ప్రభాతవార్త:***

ఇంటర్మీడియట్ సప్లమెంటరీ అడ్వాన్స్డ్ పరీక్షలు ఈనెల 22 నుంచి ప్రారంభం కానున్నాయి. సూర్యాపేట జిల్లాలో 21 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 8600 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ హాల్ టికెట్స్ ను ఇంటర్ బోర్డు వెబ్సైట్లో ఉంచారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వెబ్సైట్ నుండి హాల్ టికెట్స్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చు. పరీక్షల నిర్వహణ కు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు అధికారులు టైం టేబుల్ విడుదల చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు వేసవి సెలవుల్లో ప్రత్యేక తరగతులను నిర్వహించారు. విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేశారు.

## పని దినాల తగ్గింపుతో ఆందోళన

***నడిగూడెం, మే 18, ప్రభాతవార్త:***

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి పని దినాలను కేంద్ర ప్రభుత్వము తగ్గించడంతో కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం కింద వేసవిలో మూడు నెలల పాటు కూలీలకు ఉపాధి కలిగింది. రోజువారి పులి గరిష్టంగా 260 రూపాయలు చెల్లించేవారు. పని దినాలు తగ్గించడంతో కూలి పైకము తక్కువగా వస్తుందని తాము తీవ్రంగా నష్టపోతున్నామని కూలీలు అంటున్నారు. ప్రస్తుతము గ్రామాల్లో రహదారులు గ్రామపంచాయతీ భవనాలు పశువుల పాకలు పౌల్ట్రీలు చేపల కుంటలు పండ్ల తోటలు పెంపకం చెక్ డ్యాముల నిర్మాణము తదితర పనులు జరుగుతున్నాయి. పని దినాలు తగ్గించడంతో పనులపై ప్రభావం పడుతుంది. 202526 సంవత్సరానికి గాను 32.92 లక్షలు పని దినాలు కేటాయించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరము 24 .05 లక్షల పని దినాలను జిల్లా వ్యాప్తంగా తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తగ్గించిన పని దినాలను పెంచాలని పలు రాజకీయ పక్షాల నాయకులు ఆందోళనలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. అయినప్పటికీ తగ్గించిన పని దినాలు పెంచకపోవడంతో కూలీలు ఆర్థికంగా నష్టపోతున్నారు.

# డబ్బులు ఇవ్వడం లేదని అత్తమామలపై కత్తులతో దాడి

## అక్కడికక్కడే అత్త మృతి

గుండాల, మే 18 (ప్రభాతవార్త):

తాగిన మైకంలో డబ్బులు అడిగితే ఇవ్వడం లేదని అత్తమామల పైన ఒ అల్లుడు దాష్టికానికి దిగారు. విచక్షణ కోల్పోయి అత్తమామలపై మారణాయుధాలతో దాడి చేశారు .ఈ ఘటనలో అత్త గుజ్జులోత్ జున్ను బాయ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ప్రాణాపాస్థితిలో ఆసుపత్రిలో మామ చికిత్స పొందుతున్నాడు .ఈ సంఘటన గుండాల మండలం సుద్దాల గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్. ఐ జి. సైదులు తెలిపిన వివరాలప్రకారం జనగామ జిల్లా లింగాల గణపురం మండలం మాణిక్య పురం గ్రామానికి చెందిన గూజులోత్ జున్ను బాయ్ ఆమె భర్త చిన్న రాజయ్యలు సుద్దాల గ్రామంలోని గూడ వృద్ధి అనే రైతుకు చెందిన మామిడి తోటను లీజుకి తీసుకొని జీవనం గడుపుతున్నారు. ఆమె అల్లుడైన కాల్వ కనకయ్య పీకలోతు తప్ప తాగి ఎవరు లేని సమయం చూసి అడిగిన డబ్బులు ఇవ్వడం లేదని శనివారం రాత్రి దాడి చేశారని, ఈ దాడిలో అత్త జున్ను బాయ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా తీవ్రంగా గాయపడ్డ మామ రాజయ్యను మెరుగైన వైద్య సేవల కోసం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతను ఆచూకీ కోసం గాలిస్తున్నామన్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు సివిల్ ఆసుపత్రికి తరలించారు. .మృతుని కుమార్తె పెంటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సంఘటన స్థలాన్ని డిసిపి ఆకాంక్ష యాదవ్ , సిఐ శంకర్ గౌడ్ చేరుకొని దర్యాప్తును ప్రారంభించారు.





## జోరుగా నల్లమట్టి రవాణా....



చింతపల్లి,18మే,ప్రభాతవార్త:

హైద్రాబాద్,నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారిపై గత రెండు రోజులనుండి నల్లమట్టి రవాణా రాత్రి వగలు తేడా లేకుండా జోరుగా సాగుతోంది.దేవరకొండ మండలం పర్వతాలు చెరువు నుండి అనుమతుల పేరుతో తెల్లవారుజామున 5 గంటలనుండి మధ్యరాత్రి 3 గంటల వరకు చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు,గొల్లపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలకు జోరుగా నల్లమట్టి టిప్పర్లద్వారా తరలిస్తున్నారు.ప్రభుత్వ అనుమతుల ప్రకారం ఉదయం 9గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకే తరలించాలని నిబంధనలు ఉన్నప్పటికీ, మైనింగ్,ఐబి అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా రాత్రి పగలు నల్లమట్టి తరలిపోతుందని పలువురు ఆరోపిస్తున్నారు.పరిమితికి మించి వాహనాలలో నల్లమట్టి తరలిసున్నా, ఆర్టిఏ, పోలీస్ అధికారులు స్పందించకపోవడం శోచనీయం.

## యువత క్రీడలపై దృష్టి పెట్టాలి




గరిడేపల్లి మే 18 (ప్రభాతవార్త :

క్రీడలతో శారీరిక దారుఢ్యమే కాక మానసిక పరిపక్వత చెందే అవకాశం ఉంటుందని హుజూర్నగర్ సిఐ చరమందరాజు పేర్కొన్నారు. మండలంలోని కీత వారి గూడెం గ్రామంలో కార్తీక్ మెమోరియల్, ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి మెగా క్రికెట్ పోటీలను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఆటల పోటీలు నిర్వహించడం ద్వారా యువకుల మధ్య సత్సంబంధాలు ఏర్పడటమే కాకుండా నలుగురు వ్యక్తుల ఆలోచనలు పంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వేరువేరు గ్రామాల నుంచి పదిమంది యువకులు కలిసి ఆటలు పోటీల్లో పాల్గొనేందుకు రావడం ద్వారా వారి మధ్య మంచి వాతావరణం ఏర్పడటమే కాకుండా నాయకత్వ లక్షణాలు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. నేటి యువత సెల్ ఫోన్ లో ఆటలాడుతున్నారే తప్ప ప్రత్యక్షంగా ఆటలు ఆడటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యువత సెల్ ఫోన్ లో ఆటలు ఆడకుండా ప్రత్యక్షంగా ఆటల పోటీల్లో పాల్గొనాలని, ప్రతిరోజు ఒక గంట సమయం ఆటలు ఆడేందుకు కేటాయించాలని ఆయన సూచించారు. ఆటలు ఆడటం ద్వారా మానసిక ఉల్లాసమే కాకుండా సృజనాత్మకమైన శక్తి కూడా పెరుగుతుందని దీనిని దృష్టిలో పెట్టుకుని నేటి యువత ఆటలపై ఆసక్తిని పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్, శిక్షణ ఎస్ఐ సురేష్ రెడ్డి, రాయినిగూడెం సహకార సంఘం చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకాయల సైదులు తో పాటు క్రీడా నిర్వాహకులు పాల్గొన్నారు.

## పంతంగి టోల్‌గేట్ వద్ద గోవులను అక్రమంగా తరలిస్తున్న వాహనం పట్టివేత



చౌటుప్పల్, మే 18 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద డిసిఎం వాహణంలో అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దల్ కార్యకర్తలు పట్టుకుని పోలీసులకు అప్పగించిన సంఘటన ఆదివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పిఠాపురం సంత నుంచి హైద్రాబాద్‌కు తరలిస్తున్న వాహనాన్ని టోల్‌గేట్ వద్ద పట్టుకున్నారు. డిసిఎం డ్రైవర్ రమావత్ శరత్‌కుమార్, క్లీనర్ దాసరి భగవాన్‌లను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన బాటిలో 16 ఆవులు, 12 ఎద్దులు ఉన్నాయని తెలిపారు. పట్టుబడిన వాటిని జియాగూడ గోశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## మాజీ కౌన్సిలర్ గురవయ్య ఆకస్మిక మృతి

హుజూర్ నగర్ టౌన్, మే 18, (ప్రభాతవార్త :



హుజూర్ నగర్ పట్టణానికి చెందిన మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్, తాజా మాజీ కౌన్సిలర్ ఎరగాని గురవయ్య గౌడ్ శనివారం రాత్రి చికిత్స పొందుతూ హైదరాబాదులో ఒక ప్రైవేట్ ఆసుపత్రి లో మృతి చెందారు మూడు రోజుల క్రితం బీపీ పెరిగి బ్రెయిన్ స్ట్రోక్ రాగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించి సర్జరీ చేయగా మూడు రోజుల తర్వాత ఆరోగ్య విషమించి చనిపోయినట్లు బంధువులు తెలిపారు. గురవయ్య కు ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు ఎరగాని నవీన్ ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో సెలెక్ట్ అయి పోస్టింగ్ కోసం ఎదురుచూస్తు న్నారు. గురవయ్య ఆకస్మాత్తుగా మృతి చెందిన పట్ల పలువురు కాంగ్రెస్ ఇతర నాయకులు ఆయన నివాస గృహానికి వెళ్లి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించా రు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి సి రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీ రు మల్లికార్జున రావు, మాజీ మున్సి పల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, ఎరగాని శ్రీనివాస్ గౌడ్,మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మన్సూర్ అలీ, ఐల వెంకన్న గౌడ్, సైదా మేస్త్రి, రామిశెట్టి శ్రీనివాస్, అజీజ్ పాషా కోలపూడి యోహాన్, లచ్చుమల్ల నాగేశ్వరరావు గౌడ సంఘం నాయకులు బెల్లంకొండ అమర్, వల్లపుదాసు కృష్ణ గౌడ్, చిరంజీవి,సత్యనారాయణ గౌడ్, బెల్లం కొండ గురవయ్య గౌడ్, ఎరగాని గురవయ్య గౌడ్, మేళ్లచెరువు ము క్కంటి ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు

## ఉపాధి కూలీ మహిళా మృతి..

... ప్రభాతవార్త నకిరేకల్ మే 18

నకిరేకల్ మండలం భూముల గ్రామంలో గోళ్ళ పద్మ మృతి చెందిన ఘటన నోముల గ్రామంలో చోటు చేసుకుంది, గత మూడు నాలుగు రోజుల క్రితం అధిక స్థాయిలో ఎండలు తీవ్రంగా ఉండటంతో వడదెబ్బ తగిలి తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో నల్గొండ ప్రభుత్వ దవాఖాన కి తీసుకుని వెళ్లడం జరిగింది అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది.

## గంగమ్మకు పలువురి నేతల ఘన నివాళులు

కట్టంగూర్, మే 18, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ముక్కాముల శేఖర్ యాదవ్ మాతృమూర్తి ముక్కాముల గంగమ్మ



అంత్యక్రియలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కడసారి చూసేందుకు పలువురు గ్రామస్తులు, బంధువులు, వివిధ పార్టీల నాయకులు హాజరై ఘనంగా నివాళులర్పించారు. కాగా అంతిమయాత్ర ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు జరిగింది. నివాళులర్పించిన వారిలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కటికం సత్తయ్యగౌడ్, డాక్టర్ నలగాటి ప్రసన్నా రాజ్, టిపిసిసి రాష్ట్ర నాయకులు దైద రవీందర్, కొండేటి మల్లయ్య, మాజీ జెడ్పిటిసిలు సుంకరబోయిన నరసింహ, తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాలనరసిం హాగౌడ్, బీరెల్లి ప్రసాద్, నల్లమాద సైదులు, వద్దే ఏసి సైదిరెడ్డి, జిడిపల్లి ఉపేందర్ రెడ్డి, పోగుల నరసింహగౌడ్, రాచకొండ యాదయ్యగౌడ్, పోగుల అంజయ్య, మునుగోటి ఉత్తరయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు, నాయకులు గుండాల మల్లేష్, మేకల రమేష్, నకిరేకల్ టౌన్ మాజీ అధ్యక్షుడు ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి,మేకల జనార్దన్, తండు సోములు, చెవుగోని శంకర్, మాతంగి యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడి ఇద్దయ్య, మేడి విజయ్ కుమార్, వల్లపు శ్రీనివాస్ రెడ్డి, చెరుకు యాదయ్య, బొజ్జ శ్రీను, నర్సింగ్ సంతు, అంతటి రామకృష్ణ గౌడ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## విద్యుత్ ఘూతానికి గురై రెండు ఎద్దులు మృతి

.నూతనకల్..మే 18 ప్రభాత వార్త.

.విద్యుత్ ఘూతానికి గురై రెండు ఎద్దులు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. బాధిత రైతులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం యడవెల్లి లోని ఏనెకుంటలో మేతకు వెళ్లిన మున్న గంగమల్లు, భయ్య గంగయ్య లకు చెందిన చెరొక ఎద్దు ఒక్కసారిగా పొట్లాడుకోవడంతో ప్రమాద వశా త్తు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగలడంతో విద్యుత్ ఘూతానికి గురై రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. వీటి విలువ 1,50,000 రూపాయలు ఉంటుందని ఆర్థికంగా నష్టపోయిన రైతు కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని భాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

## నేడు ఇండస్ట్రీయల్ పార్కును సందర్శించనున్న బ్రిటీష్ రాయబార కార్యాలయ అధికారి

చౌటుప్పల్, మే 18 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని ఇండస్ట్రీయల్ పార్కును ఈ నెల 19న బ్రిటీష్ రాయబార కార్యాలయం కు చెందిన డిప్యూటీ హై కమిషనర్ పర్యటించనున్నారని రమణి బయో కాంపోస్టికా కంపెనీ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు పరిశ్రమను సందర్శించనున్నారని వారు తెలిపారు.

# రాబోయే తరాలకు గిరిజనుల సంస్కృతి తెలిసేలా కృషి చేయాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

భారతదేశంలో నివసిస్తున్న గిరిజనుల యొక్క సంస్కృతి సాంప్రదాయాలు భిన్నత్వంలో ఏకత్వం లాగా పాత తరం గిరిజనులు సంస్కృతి సాంప్రదాయాలు కట్టుబాట్లు అంతరించిపోకుండా కాపాడుకుంటు వచ్చారో నేటితరం గిరిజన యువతి యువకులు ఆచార వ్యవహారాలు, వారి మాతృభాషను రాబోయే తరానికి అందించడానికి కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ప్రపంచ ప్రదర్శనశాల దినోత్సవం మరియు కోయ వీర గాధ చక్రం ప్రదర్శన డాక్యుమెంటేషన్ ప్రారంభ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గూడెంలలో గిరిజనులపై జరుగుతున్న అన్యాయాలను మొక్కవోని ధైర్యంతో పెత్తందారులను ఎదిరించిన సమ్మక్క సారలమ్మలు అలాగే కాకతీయులను ఎదిరించి వీరమరణం పొందిన ఆదివాసుల ఇలవేల్పులు బాపనమ్మ చంద్రపాల వారసులు, రుద్రమదేవి పరిపాలన కాలంలో వాడుకున్న ఆయుధం, వారి యొక్క చరిత్రను వీరగాథలుగా మలిచి నేటితరం గిరిజనానికి తెలియపరచడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గిరిజన సాంస్క ృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ప్రాచుర్యంలోకి రావడానికి మా వంతు కృషి చేస్తామని, ప్రస్తుతం ఐటిడిఏ అధికారిగా బాధ్యతలు తీసుకొని పది నెలలు గడుస్తున్నాయని ముందుగా గిరిజన విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించానని అలాగే నేటితరం గిరిజన యువతి యువకులకు పిల్లలకు భాష పట్ల సరిగా అవగాహన లేకపోవడంతో వారి భాష పై వారికి మక్కువ కలిగేలా ప్రయత్నించానని, ఆదివాసి కళలు మరియు ఆచార వ్యవహారాలు అంతరించిపోకుండా ఖండాంతరాలకు తెలిసే విధంగా గిరిజన మ్యూజియం పై ప్రత్యేక దృష్టి సారించామని, పాత తరం గిరిజనుల జీవనశైలి వ్యవసాయం వారు వాడిన పనిముట్లు పాతతరం ఇండ్లు వారు ఇలవేల్పులు పూజా విధానం నగలు గృహోపకరణాలు ఆదరణకు నోచుకోకపోవడంతో వాటిని సేకరించి మ్యూజియంలో పొందుపరచడం జరిగిందని మేము అనుకున్న దానికంటే మ్యూజియంకు టూరిస్టుల సంఖ్య ప్రతిరోజు పెరుగుతున్నదని, గిరిజనుల యొక్క కట్టుబాట్లు ఏ విధంగా ఉన్నాయో అన్ని మ్యూజియంలో పొందుపరిచామని అన్నారు. గిరిజన సంస్క ృతి వారి యొక్క కట్టుబాట్లు, భాష యొక్క ప్రామాణికతను పెంపొందించుకోవడానికి ఒక ప్రాజెక్టు లాగా రూపొందించి రాబోయే తరానికి తెలిసే విధంగా ఐటీడీఏ తరఫున కృషి చేస్తానని అన్నారు. అనంతరం కోయ సంస్కృతి సాంప్రదాయాలకు చెందిన బుక్ లేట్ ను ఆవిష్కరించి, కులపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిరిజన కల్చర్ రిసర్చ్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ తిరుమల్ రావు, తలపతులు బండ్ల మునీశ్వరరావు, గొర్రె బాపనయ్య, బండ్ల చుక్కమ్మ, గొర్రె సత్యం, రాంబాబు ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.






# నేడు చిన్నఅరుణాచలంలో బృహత్కర కార్యం

**-1008 (సహస్త్ర) బ్రహ్మసూత్రలింగ ప్రతిష్టామహోత్సవం**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో గల శ్రీశ్రీశ్రీద్వాదశ జ్యోతిర్లింగ మహాక్షేత్రం చిన్నఅరుణాచలం నందు దేవాలయ వ్యవస్థాపకుడు, శివదాసుడు శివనాగస్వామి బృహత్కర కార్యానికి శ్రీకారం చుట్టారు. సోమవారం, మంగళ, బుధ వారాలలో దేవాలయంలో 1008 (సహస్త్ర) బ్రహ్మసూత్రలింగ త్రయహ్నిక ప్రతిష్ట మహోత్సో త్సవం జరగనుంది. ఉదయం 9.04 నిమిషాలకు సుముహుర్తాన్ని ఖరారు చేశారు. ఈ మహోత్సవాన్ని శ్రీజగద్గుర ఆదిశంకరాచార్య వేదధర్మ పీఠం వ్యవస్థాపకులు, వాస్తు జ్యోతిష ఆగమపండితులు, త్రిశతాధిక ప్రతిష్ఠాచార్యులు, పండిత మార్గ సహాయ చార్య, ద్విస్వర్ణ సింహా కంకణ, మకర కుండల సన్మానితులు హైద్రాబాద్‌కు చెందిన వడకండ్ల వేంకటాచార్య గురుకుల్, యజ్ఞిక బ్రహ్మ, ప్రతిష్టాచార్య, సువర్ణ సింహా కంకణ సన్మానితులు ఉప్పుగోండూర్‌కు చెందిన గోనుగుంట నాగేశ్వరశర్మ, కణసానినూతనాచార్యుల చేతలుమీదుగా త్రయాహ్నిక ప్రతిష్టా కార్యక్రమాలు జరగనున్నాయి. కావున ఆశేష భక్తజనం ఈ మహోత్సవంలో స్వామి చిన్నఅరుణాచలేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు కావాలని శివనాగస్వామి ఆదివారం ఒక ప్రకటన ద్వారా కోరారు.

# పేదల పక్షపాతి ఎలమంచి సీతారామయ్య.....!

**-సిపిఐఎం ఆధ్వర్యంలో ఎలమంచి సీతారామయ్య 18 వ వర్ధంతి సభ**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతి ఎలమంచి సీతారామయ్య అని సిపిఐ ఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు యం.బినర్సా రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు అన్నారు. ఆదివారం ఎలమంచి సీతారామయ్య 18వ వర్ధంతి సందర్భంగా స్థానిక చందర్రావుభవన్‌లో సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామయ్య చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సా రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బండారు శరత్ బాబు మాట్లాడుతూ... రైతు కుటుంబంలో జన్మించిన సీతారామయ్య కార్మికుల పక్షపాతిగా అనేక పోరాట నిర్వహించారని గుర్తు చేశారు. పార్టీకి మొదటి తరం నాయకులుగా పిలిచే బండారు చందర్రావు ఎలమంచి సీతారామయ్య, టీవీఆర్ చంద్రం, బిఎస్ రామయ్యలు మూల స్తంభాలుగా భద్రాచలం నియోజవర్గంలో పార్టీని విస్తరింప చేశారని అన్నారు. పార్టీని వీడాలని నక్సలైట్లు అనేకసార్లు సీతారామయ్యను బెదిరించిన కుటుంబ సభ్యులపై దాడి చేసిన నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి నా ప్రాణాలను విడుస్తాను గాని పార్టీని ప్రజా పోరాటాలను విడిచేది లేదని సీతారామయ్య తెగేసి చెప్పారని శరత్ బాబు అన్నారు. దుమ్ముగూడెం మండలంలో ఏ పేదవాడికి కష్టం వచ్చినా గుర్తుకొచ్చే పెద్దాయన సీతారామయ్య అని అటువంటి అమరవీరుడి చరిత్రలను నేటితరం యువత తెలుసుకోవాలని అన్నారు. ఎలమంచి సీతారామయ్య స్వతాగా రైతు అయినప్పటికీ వ్యవసాయ కూలీల పక్షాన పోరాటాలు చేసి కూలి రేట్లు పెంచేందుకు కృషి చేశారని, అనేక సందర్భాలలో సీతారామయ్య కూలీల పక్షాన నిలబడటాని జీవించుకోలేని భూస్వాములు సీతారామయ్యను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు చేశారని గుర్తు చేశారు. ప్రజా పోరాటాలను ఉధృతం చేయటమే సీతారామయ్య వంటి అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నియవాలని ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్, డి.సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, ఎస్.అజయ్ కుమార్, సంద్ర భూపేంద్ర, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్ బాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లు రానివారు లైఫ్ సర్టిఫికెట్లు ఎస్‌టిఓకు అందజేయాలి



**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వక పెన్షన్లు నిలిచినటువంటి వారు ఈ నెల 15 నాటికి సబ్మిట్ చేసిన 69మందికి ఆగిపోయిన వారికి రెండవ లిస్ట్ కూడా వచ్చిందని, వారికి వారి ఖాతాలలో ఈ రెండు రోజుల్లో పెన్షన్లు జమ అవుతాయని, కావున మిగిలి ఉన్న లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వని విశ్రాంత ఉద్యోగులు త్వరితగతిన భద్రాచలం ఎస్‌టిఓ కార్యాలయంలో ఆన్లైన్ ద్వారానమోదు చేసుకోవాలని భద్రాచలం ఆల్‌పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. లేనియెడల పెన్షన్లు నిలిచిపోతాయని, కావున భద్రాచలం ఎస్ టి ఓ పరిధిలోనిరాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ఈ నెలలో పెన్షన్లు నిలిచిపోయిన వారు వెంటనే సమర్పించి పెన్షన్లు పొందవచ్చునని తెలియజేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి.ప్రసాద్, కోశాధికారి డి.కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి, రాజబాబు. మాదిరెడ్డి రామ్మోహనరావు, ఐ.వి.వి.సత్యనారాయణ,నాళం సత్యనారాయణ, పంపన సత్యనారాయణ, అక్కయ్య, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, సుధాకర్ రెడ్డి, దీకొండ వెంకటేశ్వర్లు, చుక్కా రాంబాబు, కిషన్ రావు, బంధు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పాడైపోయిన రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలి

**-సిపిఐ ఎంఎల్ మాసులైన్ ఆధ్వర్యంలో నిరసన, ధర్నా**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలో గల డి.కొత్తగూడెం, ఆర్లగూడెం నుండి పాడైపోయిన రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేయించాలని, రైతులు పడుతున్న ఇబ్బందులను పొలం దగ్గర మందు కట్టలు తీసుకెళ్లడానికి మనుషులు పొలం నుంచి రావడానికి ఆర్లగూడెం నుంచి భద్రాచలం వెళ్లడానికి ఈ రెండు గ్రామపంచాయతీల మధ్యలో ఉన్న రెండు కిలోమీటర్ల ఒక కిలోమీటర్లు మట్టి రోడ్డు ఉన్నదని, మొత్తం కలిపితే రెండు కిలోమీటర్ల రోడ్డు జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ స్పందించాలని, పది పదిహేను సంవత్సరాల క్రితం నుంచి పాడైపోయిన రోడ్డును ఇప్పటివరకు పట్టించుకోకపోవడం శోచనీయమని సిపిఐ ఎంఎల్ మాసులైన్ ఆధ్వర్యంలో గుంతల వద్ద నిరసన ధర్నా ప్రదర్శన చేశారు. కోడివారిగుంపు డి.కొత్తగూడెం, ధర్మారం,నడికుడి మీదుగా భద్రాచలం వెళ్లడానికి ప్రజలకు మేలైన రోడ్డు ఈ రోడ్డుని వెంటనే నిర్మించాలని సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద పార్టీ డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమం ఉద్దేశించి సిపిఎంఎల్ మాసులైన డివిజన్ నాయకులు సాయన్న, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు కొరసా రాంశెట్టి, పార్టీ మండల నాయకులు కొరసా రామ్‌లక్ష్మి, పూనం ముత్తయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క, రాజేష్, నాగేశ్వరావు, కల్లూరు ధర్మయ్య, కోడి రాంబాబు, కల్లూరు నాగేశ్వరావు, కల్లూరి భద్రయ్య, కుంజా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్ బదిలీ

**-నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టనున్న జగదీశ్వరప్రసాద్**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ బదిలీ అయ్యారు. నూతన తహసిల్దార్‌గా జగదీశ్వర ప్రసాద్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ జారీ చేశారు. శ్రీనివాస్ జూలూరుపాడు తహసిల్దార్‌గా బదిలీ కాగా, అన్నపు్పరెడ్డిపల్లి తహసిల్దార్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న జగదీశ్వరప్రసాద్ భద్రాచలం రానున్నారు.

# కొత్తగూడెంలో తిరంగా ర్యాలీ..

**- ఆపరేషన్ సింధూర్ విజయవంతం**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

కొత్తగూడెం, మే 18 ప్రభాతవార్త:

దేశ సరిహద్దులో త్రివిధ దళాల సైనికులు చేస్తున్న పోరాటం, త్యాగాల వల్లే భారత భూభాగంలో మనందరం ఆనందంగా జీవిస్తున్నామని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం లక్ష్మీదేవి పల్లి మార్కెట్ యార్డ్ నుండి పట్టణంలోని రైల్వే స్టేషన్ వరకు నిర్వహించిన భారీ తిరంగా యాత్ర ర్యాలీలో జిల్లా అధ్యక్షుడు తో పాటు మాజీ అధ్యక్షుడు రాష్ట్ర నాయకులు జీవీకే మనోహర్ తదితరులు పాల్గన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పెహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా, ఉగ్రవాదులను అణచడానికి, భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఎంతో ధైర్యంతో భారతదేశం ముందడుగు వేసి భారతీయత చాటి ప్రజలే భారతీయత - ప్రజలే దేశమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెలుగెత్తి చాటాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి తిరంగా ర్యాలీ ఒక చిహ్నమని, భారతీయతకు ఇదొక నిదర్శనమని బైరెడ్డి తెలిపారు. దేశరక్షణ, సరిహద్దుల రక్షణలో అహర్నిశలు నిమగ్నమైన మన సైనికులకు మనమందరం సంఘీభావం తెలపాలన్నారు. తిరంగా యాత్ర ర్యాలీలో




స్వచ్ఛందంగా భాగస్వాములైన ప్రతి ఒక్కరికి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. జీవీకే మనోహర్ మాట్లాడుతూ భారత దేశం ధర్మాన్ని నమ్ముకుందని, భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు, మన శత్రుదేశాలకు స్పష్టంగా అర్థమయ్యేలా నిరూపించారన్నారు. మన మహిళల సింధూరం తుడిపిన తీవ్రవాదులకు మన మహిళా సైనికుల ద్వారానే గట్టి బుద్ది చెప్పడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడ దాక్కున్నా వెతికి వెంట బడి తీవ్రవాదుల తలలు తీసే సత్తా ప్రతి భారతీయుడికి ఉందన్నారు. లక్ష్మీదేపల్లి మార్కెట్ యార్డ్ నుంచి సూపర్ బజార్ రైల్వే స్టేషన్ వరకు భోలో భారత్ మాతాకీ జై, ఉగ్రవాదులు నశించాలి, భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో ఉత్సహంగా సాగింది. ఇరాలిలో పాల్గొన్న వాళ్ల లక్ష్మీదేవపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్, పట్టణ అధ్యక్షుడు సాగర్, వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

మునగాల మే 18 ప్రభాతవార్త

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించిన మాదిరిగానే తెలంగాణ పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లోను వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మునగాల మండలం కలకోవ లో నిర్వహించిన సంఘం మునగాల మండలం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు అనేక హామీలు ఇచ్చి వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి కి తెలంగాణలో 30 లక్షల మంది వికలాంగులు పడుతున్న బాధలు కనిపించకుండా పోవడం బాధాకరమని అన్నారు. తెలంగాణ పంచాయతీ



ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించడంతోపాటు అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు వెంటనే ముందుకు రావాలని ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచడంతోపాటు ఆర్టీసీల వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమించాలని రాష్ట్రంలో వికలాంగులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు రాష్ట్రంలో వికలాంగుల అట్రా చిటి చట్టం 2016 సమర్థవంతంగా అమలు చేయాలని ఇందిరమ్మ ఇళ్లలో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయని ప్రభుత్వ అధికారులను ఉద్యోగం నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .సంఘం మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదనమోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం సంఘం జిల్లా యువజన విభాగం నాయకులు గుంటి శివకుమార్ జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్ సంఘ మహిళా నాయకురాలు పాల బిందెల శ్వేత తూర్పాటి చిన్న వెంకన్న పెద్ద వెంకన్న భువనగిరి భద్రయ్య బండారు నాగరాజు మద్దెల గోప తదితరులు పాల్గొన్నారు

# సింగరేణిలో మైనింగ్ గ్రాడ్యుయేట్ పోస్టుల భర్తీకి అంతర్గత అభ్యర్థులకు రాత పరీక్ష...

కొత్తగూడెం, మే 18 ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ లో మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీ (ఈ2గ్రేడ్) మరియు జూనియర్ ఆఫీసర్ (అకౌంట్స్)( ఈ1గ్రేడ్) పోస్ట్ ల భర్తీ కొరకు అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష నిర్వహించారు. ఆదివారము రోజున సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీ (ఈ2గ్రేడ్) ˇ35 ఖాళీ లకు గాను అర్హులయిన ఖ115ఖ మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, ఖ102ఖ మంది అభ్యర్థులు హాజరయ్యారు. జూనియర్ ఆఫీసర్ (అకౌంట్స్)( ఈ1గ్రేడ్) ˇ2 ఖాళీలకు గాను అర్హులయిన ఖ2ఖ మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, ఖ2ఖ మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం (ఈ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు, జిఎం(పర్సనల్) ఆర్‌సి బెర్నడెట్ నికోలస్ లు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ మరియు సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం (ఈ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు, జిఎం(పర్సనల్) ఆర్‌సి బెర్నడెట్ నికోలస్, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ కే..ప్రకాశ రావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, విజిలెన్స్ ఆఫీసర్లు సిహెచ్.రామ బ్రహ్మం, జి.రాంచందర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సిపిఐ మండల కార్యదర్శిగా కడియాల

గరిడేపల్లి,మే18, ప్రభాతవార్త



స్తిపిఐ మండల కార్యదర్శిగా గానుగ బండ గ్రామానికి చెందిన కడియాల అప్పయ్య ను మండల సహాయ కార్యదర్శిగా పోటు పూర్ణచం ద్ర రావు తో పాటు మరో ఏడుగురుని నూతన కార్యవర్గ సభ్యులుగా18 మందితో నూతన కౌన్సిల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. గానుబండ గ్రామంలో శనివారం మండల మహాసభలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. తనపై నమ్మకంతో మండల కార్యదర్శిగా ఎన్నుకున్న మండలంలోని పార్టీ శ్రేణులు జిల్లా రాష్ట్ర పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పేద మధ్యతరగతి మండల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తానని వారన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సెక్రటరీ, అసిస్టెంట్ సెక్రెటరీలను, సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, గానుబండ గ్రామ సిపిఐ సెక్రెటరీ పోకల ఆంజనేయులు, సహాయ సెక్రటరీ షేక్ పీర్ సాహెబ్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు పంగ సైదులు, మేండే లింగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తాళ్ల తిరపయ్య రేడపొంగు సైదులు తదితరులు అభినందనలు తెలిపారు

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

మునగాల మే 18 ప్రభాతవార్త



వ్తాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే సమయంలో ఇంటివద్ద కుటుంబ సభ్యులు తమ కోసం ఎదురుచూస్తారని గుర్తుంచుకుని ముందుకు సాగాలని తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని అన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసి తమ విలువైన ప్రాణాలను తీసుకోవద్దన్నారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, వాహనాల ను నడిపే ప్రతి ఒక్కరూ అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండి మద్యం సేవించకుండా రహదారి భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాలు వారి జీవితాలను తలకిందులు చేస్తాయన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనల తో బాధ్యతగా నడుచుకోవాలన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే...

కొత్తగూడెం టౌన్ మే 18 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రం సమీపంలోని విద్యానగర్ కాలనీ జీ మాల్ ఎదురుగా కొదుమూరి రామ్మూర్తి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారము నియోజకవర్గ ఎమ్మెల్యే సాంబశివరావు ప్రారంభించారు అమెరికాలో ఉంటున్న ఆయన కుమారుడు రాఘవులు తన తండ్రి జ్ఞాపకార్థం ప్రజల దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో చింతమల శశాంక్ చింతలచెరువు గర్షం క్రిష్ బాబు వినోదిని భానుమతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు అందుబాటులో జెఎస్ఆర్ బంకు సేవలు...

అన్నపురెడ్డిపల్లి / చంద్రుగుండ ప్రభాతవార్త :





మండల ప్రజలకు శుభవార్త మన మండలంలో వాహనదారులకు అన్నివేళలా పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉండేందుకు ఆదివారం నూతనంగా నిర్మించిన జెఎస్ఆర్ బంకును గ్రామ పెద్ద అధికార పార్టీ సీనియర్ నాయకులు. పర్స వెంకట్ . ద్విచక్ర వాహనానికి పెట్రోల్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా బంక్ నిర్వాహకులు జంగాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సామాన్య ప్రజలు . పెట్రోల్, డీజిల్ కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్ళ లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు అని అదేవిధంగా వ్యవసాయ సీజన్ లో ట్రాక్టర్లు, వలు వాహనాలకు డీజిల్ కోసం దూర ప్రాంతాలకు వెళ్ళకుండా అన్ని వేళలా జెఎస్ఆర్ బంకు అందుబాటులో ఉంటుంది . మండలంలో వాహన దారులతో పాటు ప్రజలు అందరూ సహకరించి. మా బంకు అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. నూతన మండలం అయిన అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఒక నూతన వ్యవస్థను నిర్మిస్తూ ప్రగతి పథం వైపు నడిపిస్తున్నారు అని మండలం ఎంతో అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. మొదటి సారిగా గ్రామ పెద్దలు పర్స వెంకట్ ద్విచక్ర వాహనం బుల్లెట్ కి పెట్రోల్ కొట్టి స్వయంగా వాహనాన్ని నడిపినారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భూ భారతి అవగాన సదస్సును జయప్రదం చేయాలి

*గట్టుప్పల్,18మే,ప్రభాతవార్త:*

ఈ నెల 19న గట్టుప్పల్‌లో నిర్వహించే భూ భారతి అవగాన సదస్సును జయప్రదం చేయాలని రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. ఆదివారం చందూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2020, సెప్టెంబర్ 9న తాత్కాలికంగా టీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టాన్ని ఆర్డినెన్స్ రూపంలో తీసుకువచ్చిందని, ఆదే సంవత్సరం సెప్టెంబర్ 19న అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. ఈ చట్టం భూ సమస్యలు పరిష్కరిస్తుందని చెప్పినా, ఇందులో ఉన్న లోపాల వల్ల లక్షల



మంది పాస్ పుస్తకాలకోసం కోర్టు చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. కాగా ఈ చట్టంలో లోతుగా విశ్లేషిస్తే మరిన్ని మార్పులు చేయాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తుందని, రైతుల సమస్యలు సమర్థవంతంగా పరిష్కరించకపోతే, ధరణిలానే విఫల చట్టంగా మిగిలిపోతుందని హెచ్చరించారు. ఈ నెల 19న గట్టుప్పల్‌లో నిర్వహించే భూ భారతి అవగాన సదస్సుకు రైతులు, కూలీలు, కార్మికులు, మేధావులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రైతుసంఘం నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనుంజయ, ఎఫ్ఎస్‌సిఎస్ డైరెక్టర్ అచ్చిన శ్రీనివాస్, సిఐటియు నాయకులు పగిళ్ల శ్రీనివాస్, రైతుసంఘం నాయకులు బండారి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్ల నుంచి రాని ఉపాధి హామీ కూలి డబ్బులు

**- పేరుకు మాత్రమే ఉపాధి హామీ గ్రామసభలు**
**-ఫీల్డ్ అసిస్టెంట్లు ఏపీవో సొమ్ము చేసుకుంటున్న వైనం**

*ప్రభాతవార్త కేతేపల్లి మే 18*

నామమాత్రంగా ఉపాధి హామీ గ్రామ సభలు నిర్వహించి ఫీల్డ్ అసిస్టెంట్లు ఏపీవో సొమ్ము చేసుకుంటున్నారని నల్లగొండ జిల్లా కేతపల్లి మండలంలోని ఉపాధి హామీ కూలీలు ఆరోపిస్తున్నారు, నల్లగొండ జిల్లా కేతపల్లి మండలంలో 14వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ జరిగింది, ఒక్కొక్క గ్రామంలో 600 నుండి 1700 జాబ్ కార్డులు ఉండగా, గ్రామ సభలకు మాత్రం 10 మంది ఉపాధి కూలీలు కూడా గ్రామ సభకు హాజరు కాకపోవడంతో అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని మండలంలో సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి, కూలీలను సమన్వయపరిచి గ్రామసభకు కూలీలను తీసుకురావడంలో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ పూర్తిగా విఫలమైనట్లుగా ప్రజలు ఆరోపిస్తున్నారు, ఉపాధి హామీ పనికి పోతే గత మూడు సంవత్సరాల నుండి ఉపాధి కూలీ డబ్బులు రావడంలేదని ఉపాధి కూలీలు ఆవేదన



వ్యక్తం చేస్తున్నారు, ఇట్టి డబ్బులు జిల్లా ద్వామా పిడి ఇప్పించాలని దీనికి కారణమైన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు అనుకూలంగా ఉన్న కుటుంబ సభ్యులను బంధువులను శ్రేయోభిలాషులను పిలిచి గ్రామసభల్లో కూర్చో బెట్టి వారికి అనుకూలమైన తప్పుడు సమాచారం అధికారులకు ఇప్పించుకుంటున్నారు, ఉపాధి కూలీలు గ్రామసభల వద్దకు వస్తే, ఫీల్డ్ అసిస్టెంట్ ల అక్రమాలు అరాచకాలు ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం బయట పెడతారని, సమస్యలు ఉన్న ఉపాధి కూలీలను గ్రామసభల వద్దకు రానివ్వకుండా, ఫీల్డ్ అసిస్టెంట్లు అడ్డుకుంటు న్నారని, గ్రామసభ రోజు ఉపాధి పనికి పోవాలని కూలీలపై ఒత్తిడి తెచ్చి ఉపాధి పనికి కూలీలను పంపించి, కూలీల సమస్యలు సామాజిక తనిఖీ బృందానికి చెప్పుకోకుండా నోరుమూయిస్తున్నారు ఫీల్డ్ అసిస్టెంట్ల దారికి ఎలాంటి అడ్డు లేకుండా చేసుకుంటున్నారని ఉపాధి కూలీలు తెలిపారు, కేతపల్లి మండలంలో సామాజిక తనిఖీ చేసిన డి ఆర్ పి లను మీడియా వివరణ కోరగా ముఖం చాటేశారు. సామాజిక తనిఖీ సమయంలో ఎస్ ఆర్ పి పూర్తిస్థాయిలో పనిచేయలేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి, అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ కూలీలు కోరుకుంటున్నారు.






## చింతలచెరువు శ్రీ ఆత్మలింగేశ్వర ఆలయంలో మహాకుంభాభిషేక మహోత్సవం...

**- పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ, మే 18 ప్రభాతవార్త:



పాత పాల్వంచ చింతలచెరువు కట్ట వద్ద ఉన్న శ్రీ ఆత్మలింగేశ్వర ఆలయంలో ఈనెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరుగుతున్న శ్రీ ఆత్మ లింగేశ్వర స్వామి దేవాలయ జీర్ణోద్ధరణ పూర్వక ప్రతిష్ఠ మహాకుంభాభిషేక మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తుండటం జరుగుతున్నది. ఆదివారం దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆత్మలింగేశ్వర సేవా సమితి ఆలయ ధర్మకర్త మచ్చా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతున్న పూజా కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఆత్మ లింగేశ్వర స్వామి ప్రతిష్ఠ మహాకుంభాభిషేక మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయం ప్రధాన అర్చకులు సర్వదేవభట్ల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల...


పాల్వంచ, మే 18 ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణం మండలంలో ఆదివారం జరిగిన శుభకార్యాల్లో కొత్వాల శ్రీనివాసరావు సతీసమేతంగా పాల్గొన్నారు. మండలం రైతు నాయకులు కేశవాపురం నివాసి గంధం వెంకట్రావు కుమార్తె వాసంతికి కేటీపీఎస్ ఉద్యోగి గ్రీన్ హిల్స్ టౌన్ షిప్ (కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్) దగ్గర పిట్టా వర్ధన్ రావు కుమారుడు కళ్యాణ్ సాయి వివాహ సందర్భంగా కొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పాల్వంచ మండలం పరిధిలోని రంగాపురం గ్రామానికి చెందిన తేజావత్ రాము కుమార్తె వివాహం సందర్భంగా కొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పాల్వంచ మండలం పరిధిలోని ప్రభాత్ నగర్ రెడ్డిగూడెం కు చెందిన రైతు ఏనుగు రవీందర్ రెడ్డి కుమార్తె గౌతమి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిల వివాహం సందర్భంగా కొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పెద్దమ్మ తల్లి దేవాలయంలో కొత్వాల పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, గంధం నరసింహారావు, గంధం వెంగళరావు, గంధం యాదగిరి, గంధం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యుల సహకారంతో లయన్స్ క్లబ్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దా

**- లయన్స్ క్లబ్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు**



**తల్లాడ, మే 18, ప్రభాతవార్త**

లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో తల్లాడ లయన్స్ క్లబ్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరిగిందని లయన్స్ క్లబ్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు తెలిపారు. ఏడాది కాలం నుండి తాను చేస్తున్న కార్యక్రమాలకు రెండు ఇంటర్నేషనల్ అవార్డులు, ఓ సారి ఉత్తమ లయన్స్ క్లబ్ అవార్డు దక్కడం ద్వారా లయన్స్ క్లబ్‌కు గుర్తింపు లభించిందన్నారు. గర్భిణీ మహిళలకు శ్రీమంతాలు, అంగన్‌వాడీ సెంటర్‌లో చదువుకుంటున్న చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాలు, నిరుపేద మహిళలకు, వితంతువులకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తల్లాడ మండలంలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలకు నోట్ బుక్స్, పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో అల్పాహార విందుకు ఆర్థికంగా సహకరించామని తెలిపారు. అలాగే 200 మందికి ఆర్టిసిలో బస్‌పాస్‌లకు నగదు చెల్లించడం జరిగిందని, తనకు ఏడాది పాటు సహకరించిన లయన్స్ క్లబ్ సభ్యులకు అభినందనలు తెలుపుతూ నూతన కమిటికి కూడా పూర్తి సహకారం అందిస్తామని గుర్తు చేశారు.

# నేడు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లి రాక

**తల్లాడ, మే 18, ప్రభాతవార్త**



మండల పరిధిలోని కుర్నవల్లిలో సోమవారం సాయంత్రం సిపిఎం పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన లోక్‌సభలో తొలి ప్రతిపక్ష నాయకుడిగా హుందాగా వ్యవహరించిన పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లి హాజరు కానున్నట్లు మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు తెలిపారు. సుందరయ్య వర్ధంతి సాధారణమే అయిన రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లి తెలంగాణ సిపిఎం కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించాక తొలిసారిగా తల్లాడ మండలంకు రానుండటంతో ప్రత్యేకత సంతరించుకుంది. రెండు దశాబ్దాల క్రితం సిపిఎం పార్టీకి తల్లాడ కంచుకోటగా ఉన్న నేపథ్యంలో జాన్‌వెస్లి గతంలో తమ్మినేని చేపట్టిన జన చైతన్య యాత్రలో పాల్గొని ఆనాడు బీఆర్ఎస్ విధానాలపై దుమ్మెత్తి పోశారు. 2023 సంవత్సరంలో నల్ల చట్టాలపై కేంద్రం అనుసరించిన విధానాలను జాన్‌వెస్లి ప్రసంగించిన తీరు ఎంతగానో ఆకట్టుకుంది. సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకుని కుర్నవల్లిలో ఏర్పాటు చేసే కార్యక్రమంలో సిపిఎం జన సమీకరణ చేసి జాన్‌వెస్లికి ఘన స్వాగతం పలికి ప్రత్యర్థి పార్టీలకు సవాల్ విసరడం కోసం చేస్తున్న కృషి ఎంత వరకు ఫలిస్తుందో వేచి చూడాల్సిందే..

# తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా కోడూరి

**తల్లాడ, మే 18, ప్రభాతవార్త**

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా కోడూరి నాగేశ్వరరావు, కార్యదర్శిగా నంబూరి కనకదుర్గా ప్రసాద్, కోశాధికారిగా అనుమోలు సర్వేశ్వరరావులను ఎన్నుకున్నారు. ఆదివారం తల్లాడలో 2025-26 ఆర్థిక సంవత్సానికి సంబంధించి లయన్స్ క్లబ్ సభ్యులు సమావేశమై కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి లక్ష్మారెడ్డి, దారా శ్రీనివాసరావు, వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, బెల్లంకొండ ఆంజనేయులు, శీలం వెంకటరెడ్డి, మారెళ్ళ వెంకటేశ్వరరావు, శీలం వెంకటరెడ్డి, నున్నా చిన్న తిరుమలరావు, తోట మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నూతనంగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.**

**-ఉత్సాహమైన యువకులను నూతన కమిటీలలోకి తీసుకురావాలి**

**-సంక్షేమంలో మధిర నియోజకవర్గ ముందంజ**

**ముదిగొండ ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ముదిగొండలోనీ మాజీ జెడ్పిటిసి బుల్లెట్ బాబు నివాసంలో ఏర్పాటు చేసినటువంటి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వుల దుర్గాప్రసాద్ మరియు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు రాష్ట్రంలోని మధిర నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని అది డిప్యూటీ సీఎం మన నాయకుడు భట్టి విక్రమార్క వాళ్లనే సాధ్యమవుతుందని అన్నారు. ఇంత అభివృద్ధి కార్యక్రమాలను కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని చరిత్రలో పేదల కోసం పనిచేసిన పార్టీ ఇందరమ్మ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ నే పార్టీ



నిర్మాణం బలోపేతం అనేది భవిష్యత్ కార్యచరణ చాలా అవసరమని అన్నారు, రానున్న సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో పార్టీ బలోపేతం ప్రభుత్వ పథకాల ప్రచారం చాలా అవసరమని అన్నారు, పార్టీ ఆదేశాల మేరకు మండల స్థాయిలో నూతన గ్రామ కమిటీల ఏర్పాటుకు సన్నద్ధం చేయాలని పార్టీ పలోపేతం చేసే ఉత్సాహవంతులైన వారికి కమిటీల అవకాశం ఇవ్వాలని ప్రతి గ్రామ కమిటీలు అన్ని కులాలకు సంబంధించిన వారు ఉండాలని పదవుల కోసమే కాకుండా పార్టీ కోసం పని చేయాలని పార్టీ నిర్మాణం లో కలిసికట్టుగా పనిచేస్తే పార్టీ ప్రతి కార్యకర్తను కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, మాజీ జెడ్పిటిసి బుల్లెట్ బాబు, ఉసికెల రమేష్, కందిమల్ల వీరబాబు, మల్లెల అజయ్, భూక్య ధర్మానాయక్, పల్లపాటి కృష్ణ, ఉన్నం పూర్ణచందర్రావు, మరికంటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# అమరజీవి సుందరయ్య సుందరయ్య జీవితం అన్ని వర్గాలకు ఆదర్శం: రమేష్

**బోనకల్, ప్రభాతవార్త :**



అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం దేశంలో అన్ని వర్గాల వారికి ఆదర్శమని సీపీఎం జిల్లా విభాగం కన్వీనర్ బండారు రమేష్ అన్నారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో ఆదివారం నిర్వహించిన స్టడీ సర్కిల్ విభాగంలో పుచ్చలపల్లి సుందరయ్య జీవిత చరిత్రను బండారు రమేష్ వివరించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య జీవిత చరిత్రపార్టీ విశిష్టత అనే పాఠాన్ని బండారు రమేష్ బోధించారు. సుందరయ్య జీవితం ఒక్క కమ్యూనిస్టులు కే కాకుండా అన్ని రంగాల ప్రజలకు ఆదర్శమని, ఆయన సమాజంలోని కుల వివక్షత, అంటరానితనం చూసి చలించిపోయారన్నారు. అసమానతలు లేని, అంతరాలు లేని సమాజం కోసం ఆయన విశేష కృషి చేశారన్నారు. ఆయన జీవితం అనేక త్యాగాలతో నిర్మితమైందని, పిల్లలు పుడితే ఉద్యమానికి, దేశానికి సేవ చేయలేనని పిల్లలు పుట్టకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నారన్నారు. సుందర వెంకటరామిరెడ్డి పేరును సుందరయ్య గా మార్చుకున్న మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన అత్యంత నిరాడంబర జీవితం గడిపారని అందుకు ఉదాహరణ పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లేవారని నేటి తరానికి ఆయన జీవితం ఎంతో ఆదర్శమని బండారు రమేష్ అన్నారు. తన జీవితాంతం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేశారన్నారు. సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీ అవసరాల నిమిత్తం రాష్ట్ర కార్యదర్శిగా వచ్చి పనిచేశారన్నారు ఆయన ఏనాడు చిన్నతనంగా భావించలేదన్నారు. అంటరానితను నిర్మూలన కోసం తన ఇంటి నుంచే 15వ ఏళ్ళ వయసులోనే ప్రారంభించి నెల్లూరు జిల్లాకు ఆదర్శవంతంగా నిలిచారన్నారు. తమిళనాడు కర్ణాటక కేరళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అతని చిన్నతనంలోనే పార్టీ విలువ గురించి నేర్చుకున్నాడు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం జరుగుతున్న సమయంలో సుందరయ్య నిర్వహించిన పాత్ర చరిత్ర కుటుంబంలో నిలిచిపోతుందన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య శిష్యరికంలోనే సిపిఎం అగ్ర నాయకులు సీతారాం ఏచూరి ప్రకాష్ కరెత్ ఎదిగారన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితోనే ప్రకాష్ కరత్ బృందాకరత్ దంపతులు పిల్లల లేకుండా కుటుంబ నియంతను ఆపరేషన్ చేయించుకున్నారన్నారు. ఆయన స్ఫూర్తితో సిపిఎం శ్రేణులు పోరాటపటిను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ వారం స్టడీ సర్కిల్ 25 వారాలు పూర్తి చేసుకున్న సిల్వర్ జూబ్లీ సందర్భంగా ఈ 25 వారాలలో ఎక్కువ స్టడీ సర్కిల్ క్లాసులకి హాజరైన బూర్గుల అప్పాచారిని స్టడీ సర్కిల్ కమిటీ అభినందించింది. ఈ సందర్భంగా ఆయనకు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటాన్ని, సుందరయ్య రచనల సంకలనం అనే పుస్తకాన్ని బండారు రమేష్ అప్పాచారికి అందజేశారు. ఈ క్లాసులకి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, బోనకల్ మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, గుగులోతు నరేష్, దొండపాటి సత్యనారాయణ, తుళ్లూరి రమేష్, జొన్నలగడ్డ సునీత, నిమ్మల రామారావు, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, బంధం వెంకటరాజ్యం, ఉప్పర నవ్య, ఉప్పర శ్రీను, కుక్కల కోటేశ్వరరావు, కొంగర భూషయ్య, బూసి వెంకటేశ్వర్లు, చలమల హరికిషన్ రావు, బొప్పాల రమేష్, గద్ద రామారావు, కొండేటి అప్పారావు, రచ్చ మధు, చేపూరి వెంకటేశ్వర్లు, కొమ్మినేని పురుషోత్తం, కొమ్మినేని సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి గనుల నుండి ఏటా 2,500 కోట్లు ఆదాయం

**-ప్రారంభం కానీ జీఎం కార్యాలయం**
**-జి.ఎం నియామకం ఎప్పుడు..?**
**-నెరవేరని సి అండ్ ఎం.డి హామీ...**
**-సుమారు రూ. 4 కోట్లతో జి.ఎం కార్యాలయం నిర్మాణం**
**-2 మిలియన్ టన్నుల ఉత్పత్తి దగ్గర ఉన్న జి.ఎం..**
**-14 మిలియన్ టన్నుల ఉత్పత్తి అందించే సత్తుపల్లికి ఎందుకు జి.ఎం లేరు..**
**-సత్తుపల్లి లో సింగరేణి చరిత్ర 20 సంవత్సరాలు**
**-ఫలాలు అన్నీ కొత్తగూడెంకు...**
**-జి.ఎం ఎంపికకు అడ్డుపడుతున్న భద్రాద్రి జిల్లా నాయకులు, అధికారులు...?**
**-సత్తుపల్లి కార్మికులు,సంఘ నాయకులు ఆవేదన**

**సత్తుపల్లి మే 18 ప్రభాతవార్త :** సత్తుపల్లి లో సింగరేణి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ ప్రారంభమై సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్న నేటికి జనరల్ మేనేజర్ కార్యాలయం గాని, జి.ఎం నియామకం లేకపోవటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. సత్తుపల్లి నుండి సుమారు 14 మిలియన్ టన్నుల బొగ్గ ఉత్పత్తి సాధిస్తూ రికార్డులు క్రియేట్ చేస్తున్నా జి.ఎం కార్యాలయం , జి.ఎం నియామకం అందని ద్రాక్షలుగానే మిగులుతున్నాయి అని జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి ఉద్యోగులు వాపోతున్నారు . సత్తుపల్లిలో 2005 సంవత్సరం నుండి సింగరేణి సంస్థ కార్యాకలాపాలు సాగిస్తూ, లక్షల మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీస్తూ , ప్రతి ఏట తెలంగాణలోని ఎక్కడా లేని ఆదాయాలు సత్తుపల్లి సింగరేణి నుంచి 2500 కోట్ల రూపాయలు ఆదాయం గడుస్తున్నప్పటికీ కేవలం 2 మిలియన్ టన్నుల బొగ్గను అందిస్తున్న కొత్తగూడెంలో జి.ఎం ఉంటుండటంతో సత్తుపల్లి లో కార్మికులు , సిబ్బందికి తలనొప్పిగా మారిందంటున్నారు. సింగరేణి కార్మికులు. సత్తుపల్లిలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రతి చిన్న పనికి కొత్తగూడెం జి.ఎం ఆఫీస్ కి వెళ్ళాల్సి రావటం తలనొప్పిగా మారిందని , ఇలా కష్టమని భావించిన ఉద్యోగులు సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి , స్థానికంగా సత్తుపల్లి లో జి.ఎం కార్యాలయం నిర్మించాలని కోరటంతో , కార్మికులు, ఉద్యోగుల ఒత్తిడి మేరకు 2022 అక్టోబర్16న సింగరేణి జి.ఎం కార్యాలయంకు శంకుస్థాపన చేశారు. సుమారు రూ.4 కోట్లతో జి.ఎం కార్యాలయం నిర్మాణం పూర్తి చేసినప్పటికి , కార్యాలయాన్ని ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారని , కార్యాలయం నిర్మాణం పూర్తై నెలలు గడుస్తున్న సింగరేణి యాజమాన్యం జి.ఎం కార్యాలయం ప్రారంభ విషయంలో మీనమేశాలు లెక్కిస్తుండటంపై ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కార్మిక సంఘాలు జి.ఎం కార్యాలయం ప్రారంభించాలని పలమార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికి కూడా యాజమాన్యం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందనిస్వయంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఇటీవల సత్తుపల్లి పర్యటనలో భాగంగా సత్తుపల్లిలో జి.ఎం నియామకం చేపడతామని , జి.యం కార్యాలయం ప్రారంభిస్తామని ఇచ్చిన హామీ అటకెక్కిందని ఉద్యోగులు , కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు కోట్లతో నిర్మాణం పూర్తయిన జీ.ఎం కార్యాలయం , జి.ఎం నియామకం లేకపోవటంతో, వృధాగా మిగిలిపోయిందని కార్మి కుల పేర్కొంటున్నారు. 20 సంవత్సరాలు చరిత్ర కలిగిన సత్తుపల్లి సింగరేణి లో జి.ఎం నియామకం జరగకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి అధికారులు , కార్మిక సంఘాల నాయకులు అడ్డుకుంటున్నారని సత్తుపల్లి లోని పలు సంఘాల నాయకులు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జి.ఎం నియామకం జరిగినట్లయితే స్థానికులకు ఉద్యోగ అవకాశాలు రావడంతో పాటు , పలు కాంట్రాక్టులు దక్కే అవకాశం ఉంటుందని , జి.ఎం నియామకం చేపట్టకపోవడంతో చోటా , మోట కాంట్రాక్టులు అన్నీ కొత్తగూడెం వాళ్లకు దక్కుతున్నాయని.సత్తుపల్లి లో జనరల్ మేనేజర్ నియామకం చేపడితే ఇలాంటి ఎన్నో సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కారమవుతాయని కార్మిక సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. సత్తుపల్లిలో సింగరేణి సంస్థ జి.ఎం కార్యాలయం ప్రారంభమైతే సింగరేణి ప్రభావిత భూనిర్వాసిత నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని కార్మిక సంఘాల నాయకులంటున్నారు. సింగరేణి సంస్థ నిర్దేశించినటువంటి బొగ్గ ఉత్పత్తి లక్ష్యంలో సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గ ఉత్పత్తి జరిగి రవాణా జరుగుతుండటంతో స్వయంగా సి అండ్ ఎండి బలరాం నాయక్ఉద్యోగులను అభినందించి త్వరలోనే జి.ఎం నియామకం చేపడతామని హామీ ఇచ్చినప్పటికీస్థానిక అధికారులు పట్టించుకోవటం లేదని కార్మికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .బొగ్గ ఉత్పత్తి లో సత్తుపల్లిని ముందు వరుసలో నిలబెట్టిన ఉద్యోగుల గురించి సింగరేణి యాజమాన్యం పట్టించుకోవట్లేదని , ఉద్యోగుల శ్రమ వల్ల సంస్థకు కోట్లాది రూపాయలు లాభం వస్తున్నా , సింగరేణి సంస్థ మాత్రం ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయడం లేదని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి సింగరేణి సంస్థకు ఉత్పత్తి , రవాణాలో తలమానికంగా ఉన్న సత్తుపల్లిని ఏరియాగా గుర్తించి జి.ఎం కార్యాలయం త్వరగా ప్రారంభించి ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయాలని కార్మిక సంఘాలు , కార్మికులు సింగరేణి యాజమాన్యాన్ని కోరుతున్నారు.


ప్రారంభానికి సిద్ధమైన జీఎం కార్యాలయం



మూడేళ్ల క్రితం కార్యాలయానికి శంకుస్థాపన చేసిన శిలాఫలకం

# నకిలీ విత్తనాలు రైతులు తస్మాత్ జాగ్రత్త!

**-కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదులు పొందాలి!**

**కారేపల్లి మే 18 ప్రభాతవార్త :** ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ఈ సంవత్సరం సానుకూలంగా ప్రారంభం కావడంతో రైతులు ముందుగానే దుక్కులు దున్ని విత్తనాలు సాగు చేయడానికి సిద్ధమవుతున్న తరుణమిది. గ్రామాల్లో నకిలీ విత్తనాల విక్రయించేందుకు దళారులు సిద్ధంగా ఉన్నారు రైతులు జాగ్రత్త వహించాల్సిన సమయం ఆసన్నమైంది రైతులుపరిశోధనస్థానాలు, ప్రభుత్వ అనుమతిగల దుకాణాల్లోనే విత్తనాలు కొని బిల్లులను తీసుకోవాలి, గ్రామాల్లో జీరో కింద ఎలాంటివి కొనవద్దు. విత్తనాల సంచిపైగల తయారీ స్థలం, కంపెనీ, ఫోన్నంబరు, లాట్, బ్యాచ్నంబరు, గడువు, జన్యుస్వచ్ఛత, మొలకశాతం, ధర తదితర పూర్తి వివరాలను పరిశీలించాల్సి ఉంటుంది సంచిపైగల క్యూఆర్కోడ్ను స్కాన్చేస్తే వివరాలు సెల్ఫోన్లలో వెల్లడికావాలి. విత్తనాలను బస్తాపైగానీ, ప్యాకెట్లపైగానీ విత్తన వివరాలు లేబుల్ రూపంలో లేకపోతే నకిలీవని గుర్తించాలి. నకిలీ విత్తనాల ప్యాకెట్లపై లాట్ నంబర ఉండదు. నకిలీ విత్తనాలని అనుమానం వస్తే వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందివిత్తన నియంత్రణ చట్టం 1983లో సీడ్ యాక్ట్ 1966 ప్రకారం డీలర్లు ప్రభుత్వం జారీ చేసిన లైసెన్సులు కలిగి ఉండాలి. ప్రభుత్వం ద్వారా అనుమతి పొందిన విత్తన కంపెనీల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. విత్తన వివరాలను స్టాక్ రిజిస్టర్లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు దుకాణాల్లో ధరల పట్టికను రైతులకు కనిపించేలా ప్రదర్శించాలిఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం దుకాణదారులు లైసెన్స్లో నమోదు చేసుకున్న ఎరువులను మాత్రమే విక్రయించాలి. డీలరు తమ వద్ద ఉన్న ఎరువులను, వాటి ధరలను బోర్డు పైరాసి రైతులకు కనిపించేలా దుకాణాల్లో ఏర్పరచాలి. రైతులకు రసీదులను ఇవ్వాలి. పట్టిక బోర్డుపై చూపిన ఎరువులను అమ్మడానికి నిరాకరించినా, గరిష్ఠ ధరల కంటే అధిక ధరలకు విక్రయించినా చట్టరీత్యా నేరమే. ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాలు లేని, కల్తీ ఎరువులను విక్రయించరాదు. నిర్దేశించిన కనిష్ఠ పోషకాల శాతాన్ని తెలియజేయకుండా విక్రయించరాదు. నాణ్యత లోపించిన ఎరువులు, చిరిగిన, తేమ వచ్చిన బస్తాలుంటే వాటిపై ఎర్రటి సిరాతో ఇంకు గుర్తు వేయాలి. రైతులు వాటిని కొనరాదు. రైతులు కోరితే డీలరు ప్రతి బస్తాను తూకంవేసి ఇవ్వాలి. రంగు, రూపు, స్వభావంలో తేడా, తేమ ఉండి, గడ్డకట్టిన ఎరువుల్లో నాణ్యత లోపిస్తుంది. ఒక ఎరువు గుళిక ప్రమాణం, ఆకారంలోనూ తేడాలుంటే కల్తీగా గుర్తించాలి. రైతులకు ఏవైనా అనుమానాలు వస్తే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు తెలియపరిస్తే తక్షణమే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకునే అవకాశం ఏర్పడుతుంది..

# చిన్నారుల ప్రాణాల కోసం... నోరు తెరిసి ఎదురుచూస్తున్న బోరు బావులు......

**-జిల్లా అధికారులు చూసి పట్టించుకోని వైనం**



**చంద్రుగొండ ప్రభాత వార్త :** చంద్రుగొండ మండలంలోని అధికారుల పనితీరు ఎలా ఉంది అంటే చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుంటారు తప్ప ముందుగానే ఆకులు పట్టుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం ధోరణలో పనిచేస్తున్నారు అనే దానిలో జిల్లాలోనే చూస్తే మన చంద్రుగొండ మండల అధికారులు ముందు వరుసలో ఉన్నారు అనడానికి. ఏమాత్రం సందేహము లేదు మండలంలోని ఎక్కడ చూసినా బోరు బావులు నోరు తెరిసి చిన్నారులను మింగే అందుకు ఎదురుచూస్తున్న బోరుబావులు దర్శనమిస్తున్నాయి గానుగపాడు రావికంపాడు చంద్రుగొండ. తుంగారం. రేపల్లెవాడ. తిప్పనపల్లి. తో పాటు మరికొన్ని గ్రామపంచాయతీలలో. ఎక్కడో మారుమూల ప్రాంతాలలో కాకుండా రోడ్ల వెం టఎక్కడ చూసినా బోర్లకు మూతలు లేనివే దర్శనమిస్తున్నాయి. పాఠశాలలకు సెలవులు కారణంగా చిన్నారుల అందరూ ఇండ్ల వద్దనే ఉంటూ ఆ బోర్ల చుట్టూ ప్రక్కలనే ఆడుకుంటూ ఉంటున్న క్రమంలో ఆదమరిసి బోరు బావులో పడితే ఎవరు బాధ్యతలు వహిస్తారు... ఎవరిపై చర్యలు తీసుకుంటారో సంగతి పక్కన పెడితే పోయిన ప్రాణం తిరిగి వస్తుందా..... ఆ చిన్నారుల తల్లిదండ్రులకు కడుపుకోత మిగలచడమే తప్ప మరేమీ లేదు..,.మన అధికారులు వార్తలలో ఎక్కడో బోరుబావులో చిన్నారులు పడ్డారు అన్న వార్త వినగానే అధికారులు హడావుడి చేస్తారు కొన్ని రోజులు గడిచాక చెర మామూలే అన్నట్లుగా మన అధికారులు వ్యవహరిస్తుంటాన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి చంద్రుగొండ మండలంలోని బోర్వెల్స్ ఎక్కడబడితే అక్కడ బోర్లు వేస్తూ ఓల్డ్ చట్టాన్ని తుంగలో తొక్కి అధికారులకు ముడుపులు చెల్లించి ఎలాంటి పర్మిషన్ లేకుండానే ఇష్టం వచ్చినట్లుగా బోర్లు వేస్తూ నీరు పడకపోవడంతో వాటిని అట్లనే వదిలేసి వేరే బోర్లు వేస్తూ ఉంటున్నారు దానిలోనే భాగంగా చంద్రుగొండ మండలం తుంగారం గ్రామపంచాయతీ సుజాతనగర్ వెళ్లే రోడ్డు వెంట ఓ రైతు చేలో బోర్ వేయించి వదిలేయడంతో అందులోనే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి నారు దీంతో అక్కడికి రోజుకి పదులు సంఖ్యలో రైతులు. కూలీలతో ఇళ్లల్లో ఉన్న చిన్నారులు తమ తల్లిదండ్రులతో ధాన్యం కొనుగోలు కేంద్రం. ఊరికి ఆనుకొని ఉండడంతో అక్కడికి చిన్నారులతో వచ్చిన రైతులు వారిని అక్కడే వదిలేసి ధాన్యం కాటా పనిలో ఉండటంతో ఆ చిన్నారులు ధాన్యం కొనుగోలు కేంద్రం మధ్యలో ఉన్న నోరు తెరిచిన మింగే అందుకు సిద్ధంగా ఉన్న బోరు బావి చుట్టూ చిన్నారులు ఆడుకుంటున్న అధికారులకు కన పడకపోవడం దురదృష్టకరము. ఆ ధాన్యం కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారుల నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ వరకు వచ్చిన వారికి కనపడకపోవడం చూస్తే అధికారుల పనితీరు చెప్పనక్కర్లేదు అనుకుంటా.. అది నిజమే అనడానికి గత 5 రోజులు క్రితం ఇదే ధాన్యం కొనుగోలు కేంద్రానికి సొసైటీ అధికారులు సివిల్ సప్లై డిటి డిసిఒ. డి ఎం . జిల్లా జాయింట్ కలెక్టర్ అదే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఆ బోరు బావి చుట్టి తిరిగిన వారికి కనబడలేదా..... లేక కనబడన మనకెందుకులే అనుకున్నా రో తెలియదు కానీ ఆ బోరు బావి మాత్రం ఎంతో ప్రమాదకరమైనదని కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే నోరు తెలిసిన ఆ బోరు బావిని ముగించాలని అదేవిధంగా మండలంలోని ప్రమాదకరంగా నోరు తెరిచిన బోర్లను కూడా ముయించాలని మండల ప్రజలు కోరుచున్నారు.







# కూలిపోయిన వంతెన నిర్మాణం తక్షణమే చేపట్టాలి

**-ప్రధాన రహదారి మరమ్మత్తులు చేపట్టాలి**

**-ఈ నెల 20న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తూరుబాక వద్ద ప్రధాన రహదారి దిగ్బంధం**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
భద్రాచలం నుండి దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాలకు వెళ్ళే ప్రధాన రహదారి దుమ్ముగూడెం మండలం తురుబాక గ్రామ సమీపంలో గత వర్షాకాలంలో భారీ వర్షాలకు గోదావరి వరదల కారణంగా ఆగస్టు నెలలో కల్వర్టు కుంగి పోయి రవాణా సౌకర్యంకు ప్రమాదకరంగా ఉందని, ప్రమాదాలు కూడా జరిగి ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారని, కొందరు వాహన దారులు గాయపడ్డారని అయిన గాని ఈ ప్రభుత్వం గాని, స్థానిక ఎమ్మెల్యే గాని శ్రద్ధచూపడం లేదని బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల కన్వీనర్, కో.కన్వీనర్‌లు కణితి రాముడు, ఎం.డీ.జానీపాషా ఆదివారం అందుకే బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మార్చి నెలలో ఈ కాల్వర్టును సందర్శించి తక్షణమే పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఏజెన్సీ ప్రజల తరుపున వేడుకున్నాప్పటికి, ఇప్పటివరకు ఎటువంటి పనులు చేపట్టక పోవటం వలన పార్టీ ఆదేశాల మేరకు పార్టీ జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్, నియోజకర్గ భాధియులు మానే రామకృష్ణల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి కనువిప్పు కల్పించి ఏజెన్సీ మండలాలకు ప్రధాన రహదారికి అడ్డంకులు కలగకుండా తక్షణమే కల్వర్టు పనులు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి రవాణా సౌకర్యముకు ఆటంకములు లేకుండా చూడాలనే డిమాండ్‌తో ఈనెల 20వ తేది మంగళవారం ఉదయం 9గంటలకు బీఆర్ఎస్ పార్టీ చేపట్టే ధర్నాకు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంకు ప్రయాణికులు అందరూ సహృదయంతో సహకరరించగలరని విన్నవించారు.



# కమనీయం .. రమణీయం.. రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# మే 31న భద్రాచలం ఐటిడిఏ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**
ఆదివారం పట్టణంలోని గొల్లగుట్ట రోడ్‌లో ఇర్పా ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ ... స్వాతంత్రం సిద్ధించి 76 ఏళ్ళు గడిచినా షెడ్యూల్ ఏరియా ముఖచిత్రంలో అభివృద్ధి మరియు విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో రాజకీయ రిజర్వేషన్ల లో వెనుకబాటుతనానికి గురవుతున్నారని ఇది యావత్తు భారతదేశంలో గాని రాష్ట్రంలో గాని జగమెరిగిన సత్యం అని నిరూపణ అవుతున్నదని అన్నారు. భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాల మంజూరు చేయాలని, గత కొంత కాలం నుండి గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భద్రాచలం కేంద్రం ఉద్యమాలు చేస్తున్నప్పటికీ అటు కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ ఏమాత్రం ఆదివాసుల ఉద్యమాలను పరిగణలోకి తీసుకోవడం లేదని విమర్శించారు. 5వ షెడ్యూల్ ఏరియాలలో గతంలో జీవో నెంబర్ 3 అనుగుణంగా 100 రిజర్వేషన్ అమలులో ఉండి స్థానిక నిరుద్యోగ ఆదివాసీలకు 29 శాఖలో నిరుద్యోగ ఆదివాసీలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని, ఆ జీవోని కొంతమంది గిరిజనేతరులు జీర్ణించు కోలేని వారు సుప్రీంకోర్టులో కేసు వేసి కొట్టివేయడానికి ప్రధాన భూమిక పోషించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన. దగ్గర్నుండి షెడ్యూల్ ఏరియాలో ఏ ప్రభుత్వం అధికారంలో



ఉన్నప్పటికీ షెడ్యూల్ ఏరియా చట్టాలను పరిగణలోకి తీసుకోవడం లేదని అన్నారు. ఐటిడిఎ పరిధిలో గల స్పెషల్ డిఎస్సి ని భారత పార్లమెంటు రూపొందించిన (పేసా) చట్టమును షెడ్యూల్ ఏరియాలలో పటిష్టంగా అమలు చేయకుండా రాజకీయ పలుకుబడితో ఆ చట్టమును తుంగలో తొక్కి మైదాన ప్రాంత రిజర్వేషన్లు తీసుకురావడం వలన ఏజెన్సీ ఆదివాసులకు తీరని అన్యాయం జరుగుతుందని, దీనిలో భాగంగానే జీవో నెంబర్ త్రీ ని పునరుద్ధరణ చేయాలనే డిమాండ్‌తో ఈనెల 31 భద్రాచలం ఐటీడీఏ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో యలగల చంద్రరావు, పూనెం వరప్రసాద్, శరెం సుధాకర్, శరెం రవీంద్ర పాలెం, నాగరాజు పాల్గొన్నారు.

# నూతన వధూవరులు ఆకాష్‌అమృతవర్షలను ఆశీర్వదించిన శెట్టి రంగారావు

**రఘునాధపాలెం మే 18 ప్రభాత వార్త :**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో జరిగిన ఆకాష్‌అమృతవర్షల ఆదర్శ వివాహానికి మున్నూరుకాపు రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నాయకుడు శెట్టి రంగారావు తన మిత్రులు పుల్లారెడ్డి, అనంతుల నర్సింహారావు, శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి హాజరయ్యారు. సీపీఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ నాగమణి దంపతుల ఏకైక కుమారుడు ఆకాష్ ఆదర్శ వివాహం బొమ్మ వెంకటేశ్వర్లు రోజా కూతురు అమృతవర్షతో ఆదివారం ఉదయం జరిగింది.. సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీ.వీ.రాఘవులు ఈ ఆదర్శ వివాహాన్ని జరిపించారు. ఈ సందర్భంగా రంగారావు, పుల్లారెడ్డి, నర్సింహారావు, శ్రీనివాస్ రెడ్డిలు నూతన వధూవరులు ఆకాష్ అమృతవర్షలను ఆశీర్వదించి, వారి తల్లితండ్రులు సాదుల శ్రీనివాస్‌నాగమణి, బొమ్మ వెంకటేశ్వర్లు రోజా, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.




# సామాజిక సేవలతోనే మంచి గుర్తింపు

**-బాలు చారిటబుల్ ట్రస్ట్ కృషి ప్రశంసనీయం**

**-త్రీ టౌన్ సిఐ మోహన్ బాబు**

**ఖమ్మం మే 18, ప్రభాత వార్త:**
సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల నుంచి మంచి గుర్తింపు లభిస్తుందని, అటువంటి సామాజిక కార్యక్రమాలలో బాలు చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలు ప్రశంసనీయమని త్రీ టౌన్ సిఐ జె .మోహన్ బాబు ప్రశంసించారు. ఖమ్మం త్రీ టౌన్ సీఐ గా ఇటీవల జె. మోహన్ బాబు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బాలు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ చెరుకుపల్లి బాలుతో పాటు కమిటీ సభ్యులు సి ఐ ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐకి ట్రస్ట్ సభ్యులు బొకే ను అందజేసి, శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ మోహన్ బాబు స్పందిస్తూ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సామాజిక సేవలను తెలుసుకుని ట్రస్ట్ ఛైర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు. గతఅనేక సంవత్సరాలుగా మానవసేవయే మాధవ సేవగా భావించి నిరంతరం నిరుపేదలకు చేస్తున్న సేవలను తెలుసుకొని, ఇటువంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరు బాధ్యతగా నిర్వహించిన పడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కె.నాగేంద్ర బాబు, హెడ్ కానిస్టేబుల్ హెచ్.వరద బాబు, కానిస్టేబుల్ ఎ. రాం మోహన్, ట్రస్ట్ సభ్యులు సిహెచ్.ప్రవళిక, పి.వేణు, కె.సైదులు, పడిశాల వీరస్వామి, కె.కాశయ్య, సీతారాములు, జి.చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఖమ్మంలో తిరంగ్ జెండా ర్యాలీ

**ఖమ్మం మే 18, ప్రభాత వార్త:**
దేశంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా, భారత్ ఆర్మీ ధైర్యానికి సంఘీభావంగా ఈనెల 19న ఖమ్మం నగరంలో తిరంగ్ యాత్ర జరగనుంది. ఈ కార్యక్రమానికి పార్టీలకాతీతంగా జాతియవాదులు, దేశాభిమానులు హాజరుకానున్నారు. 19న సోమవారం సాయంత్రం 5గంటలకు ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ నుండి జాతీయవాదుల నేతృత్వం ప్రారంభమయ్యే ర్యాలీ సర్దార్ పటేల్ స్టేడియం వరకు కొనసాగుతుంది. ర్యాలీలో జాతీయ జెండాలని చెబూని.. జాతీయ గీతాన్ని ఆలపిస్తూ.. భారత్ ఆర్మీకి మద్దతు తెలుపుతూ జాతీయవాదులు ముందుకు సాగనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని తిరంగ్ యాత్ర కమిటీ నుండి ఆదివారం ఒక ప్రకటన విడుదల అయింది. జాతీయవాదులు, సంఘసంస్కర్తలు, మేధావులు, యువకులు పార్టీలకతీతంగా హాజరై ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మణుగూరు, ప్రభాతవార్త, మే18 ః

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామానికి చెందిన కొమరం ముత్తయ్య(45) అనే వ్యక్తి ఆదివారం మధ్యాహ్నం తోగ్గూడెం గ్రామంలో నడుచుకుంటూ ప్రధానరహదారి దాటుతుండగా అశ్వాపురం వైపు నుంచి వేగంగా వచ్చిన బొలెరో వాహనం ఢీకొట్టడంతో తలకు కాళ్లకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందారు. మృతుని భార్య ఫిర్యాదుమేరకు మణుగూరు ఎస్సై ప్రసాద్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేసుకున్నట్లు తెలిపారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు.

# ఆర్థిక సాయం అందజేత...

పాల్వంచ టౌన్, మే 18 ప్రభాతవార్త:



ఆలయ ఆహ్వాన పత్రికలు (1000) ముద్రించడానికి మనకు సహాయం చేసిన పాల్వంచ ధనలక్ష్మి జ్యూయలరీ యల్.రాము ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఆయనపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

## పని దినాల తగ్గింపుతో ఆందోళన

*నడిగూడెం, మే 18, ప్రభాతవార్త:*

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి పని దినాలను కేంద్ర ప్రభుత్వము తగ్గించడంతో కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం కింద వేసవిలో మూడు నెలల పాటు కూలీలకు ఉపాధి కలిగింది. రోజువారి పులి గరిష్ఠంగా 260 రూపాయలు చెల్లించేవారు. పని దినాలు తగ్గించడంతో కూలి పైకము తక్కువగా వస్తుందని తాము తీవ్రంగా నష్టపోతున్నామని కూలీలు అంటున్నారు. ప్రస్తుతము గ్రామాల్లో రహదారులు గ్రామపంచాయతీ భవనాలు పశువుల పాకలు పౌల్ట్రీలు చేపల కుంటలు పండ్ల తోటలు పెంపకం చెక్ డ్యాముల నిర్మాణము తదితర పనులు జరుగుతున్నాయి. పని దినాలు తగ్గించడంతో పనులపై ప్రభావం పడుతుంది. 202526 సంవత్సరానికి గాను 32.92 లక్షలు పని దినాలు కేటాయించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరము 24 .05 లక్షల పని దినాలను జిల్లా వ్యాప్తంగా తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తగ్గించిన పని దినాలను పెంచాలని పలు రాజకీయ పక్షాల నాయకులు ఆందోళనలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. అయినప్పటికీ తగ్గించిన పని దినాలు పెంచకపోవడంతో కూలీలు ఆర్థికంగా నష్టపోతున్నారు.

# టీబీజీకేఎస్ హర్షం

మణుగూరు, ప్రభాతవార్త, మే18 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి హైస్కూలులో బోధన, బోధనేతర సిబ్బంది పోస్టుల భర్తీకి తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేపట్టేందుకు యాజమాన్యం ప్రకటన విడుదల చేయడం పట్ల తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం(టీబీజీకేఎస్) ఏరియా వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకట్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. సింగరేణి హైస్కూలులో తెలుగు-1, హిందీ-2, ఇంగ్లీషు-2, గణితం-2, బయాలజీ-2, సోషల్-2, మహిళా పీఈటీ-1, అటెండర్లు-3 పోస్టులకు యాజమాన్యం ప్రకటన విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం దుర్గం రామచందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మస్తాన్, రాజ్‌కుమార్, ప్రసాద్, వినయ్‌కుమార్, శ్రీనివాస్, హబీబ్, జ్యోతి పాల్గొన్నారు.

# తెలంగాణలో టిడిపి నిర్ణయాత్మక శక్తిగా బలపడుతోంది

**- మండలాల ఎన్నికల పరిశీలకులు కొడాలి**

పినపాక ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో నిర్ణయాత్మక శక్తిగా బలపడుతోందని పినపాక నియోజకవర్గ మండలల ఎన్నికల పరిశీలకులు కొడాలి శ్రీనివాసన్ అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని మండలాల మండల స్థాయి పార్టీ కమిటీలను ఎన్నుకుని, తద్వారా గ్రామ కమిటీలు ఏర్పాటు చేసుకోనున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల నాటికి గ్రామ కమిటీలను సైతం పూర్తి చేసుకుని పార్టీ ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీని నిలుపుతామని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను పార్టీ విస్మరించబోదని, క్రమశిక్షణ గల కార్యకర్తలు టి డి పి పార్టీ కి సొంతమని అయన అన్నారు. నియోజకవర్గంలో సుమారు 10 వేల పార్టీ సభ్యత్వాలు నమోదు చేయడం గొప్ప విజయంగానే భావిస్తున్నట్లు తెలిపారు. 20 ఏళ్ళు పార్టీ అధికారంలో లేకపోయిన టీడీపీ పార్టీ కార్యకర్తలు, అభిమానులు చెక్కు చెదరకుండా ఉన్న నేపథ్యం పార్టీకే సాధ్యమని అన్నారు. అనంతరం ఆ పార్టీ మండల కమిటీ ఎన్నికల్లో భాగంగా ఇద్దరు పోటీలో ఉండడంతో అంతిమ నిర్ణయం కోసం రాష్ట్ర కమిటీ పరిశీలనకు పంపుతున్నట్లు తెలియజేశారు. పార్టీలో ఎంతో కాలం నుంచి పనిచేస్తున్న జానంపేట గ్రామానికి చెందిన ధర్మరాజుల శంకర్ ఈసారి మండల అధ్యక్షుడి పోటీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టిఎన్ టియూసి రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, పార్లమెంటరీ అడహక్ కమిటీ సభ్యుడు వట్టం నారాయణ దొర, పార్టీ పార్లమెంటరీ కమిటీ సభ్యులు వాసిరెడ్డి చలపతి రావు, తాతా మాధవీ లత, నియోజక వర్గ నాయకులు చందా మధు, పాయం లక్ష్మీనారాయణ, మాజీ అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు, ధర్మరాజుల శంకర్, కొంపల్లి నాగేశ్వరరావు, నబీ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.




# టీడీపీ పట్టణ అధ్యక్షులుగా యలమాటి పూర్ణచందర్‌రావు



మణుగూరు, ప్రభాతవార్త, మే 18 ః

టీడీపీ మణుగూరు పట్టణ అధ్యక్షులుగా యలమాటి పూర్ణచందర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా బోళ్ల ఆంజనేయులును ఎన్నుకున్నట్లు ఆపార్టీ పరిశీలకులు కొడాలి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో మణుగూరు పట్టణ నూతనకమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా యలమాటి పూర్ణచందర్‌రావు, ఉపాధ్యక్షులుగా పాల్వాయి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా బోళ్ల ఆంజనేయులు, కోశాధికారిగా ముసినూరి చందర్‌రావు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా గద్దం మల్లికార్జునరావు, చిట్టిమల్ల సతీష్, షేక్ గఫూర్, పార్టీ కార్యదర్శులుగా గడదాసు రాము, తాతా రామయ్య, ముక్కర రాజేశ్వరరావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్రనాయకులు పోటు రంగారావు, ఐటీసీ టీఎన్‌టీయూసీ అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, తాతా మాధవిలత, పినపాక నియోజకవర్గ అడహక్‌కమిటీ సభ్యులు వాసిరెడ్డి చలపతిరావు, వట్టం నారాయణదొర తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారకదినోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, మే18 ః



అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారకదినోత్సవాన్ని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో దిగార్డ్ థెరిస్సా మహిళామండలి ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలో ఆదివారం నిర్వహించారు. ప్రతి సంవత్సరం మే 3వ ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ కొవ్వొత్తుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ వట్టి సాగర్‌రెడ్డి, జీఎన్‌ఎం.రాణి, రజిని, సుజాత, నాగేంద్ర, మేరీ, ప్రభావతి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడెంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు, జలాభిషేకం

కామేపల్లి, మే 18 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం మర్రిగూ డెం గ్రామంలో గ్రామ దేవతలకు ఆదివారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రా మంలో త్వరలో ప్రతిష్ఠ చేయ నున్న శ్రీ అభయ ఆంజనేయ, ముత్యాలమ్మ దేవాలయాల, బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామంలో ని మహిళలు జల బిందెలతో పురాతన ముత్యాలమ్మ, బొడ్రాయి వద్దకు చేరుకొని జలాభిషేకం చేసి పూజలు చేశారు.

## రోడ్డుపై నడవాలంటే భయపడుతున్న కాలనీ వాసులు.



ప్రభాతవార్త కేతేపల్లి మే 18

నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం కేంద్రంలోని ఆరో వార్డు గత నెల రోజుల నుండి డ్రైనేజీ కాలువలో చెత్తాచెదారం నిండిపోవడంతో వచ్చే మురికి నీరు సీసీ రోడ్డుపై నడవాలంటే ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు,ఈ డ్రైనేజీ పారిశుద్ధం ఈగలు దోమలతో కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు, ఈ డ్రైనేజీ పారిశుద్ధం చేయకపోవడంతో ఈగలు దోమలతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు,బురదమయం అవుతున్నది, ఎన్నిసార్లు గ్రామపంచాయతీ వారికి చెప్పిన పట్టించుకునే నాధుడే లేడని కాలనీ ప్రజలు వాపోతున్నారు, తక్షణమే అధికారులు స్పందించి డ్రైనేజీ మురికి కాలువ చెత్తాచెదారం తొలగించాలని గ్రామపంచాయతీ సిబ్బందిపై అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుచున్నారు.

## దైవభక్తిని కలిగి ఉండాలి చిరుమర్తి

కట్టంగూర్, మే 18, ప్రభాతవార్త




ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో నిర్వహించిన ముత్యాలమ్మ తల్లి పండగకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తరాల బలరామ్, మాజీ సర్పంచ్ పనస సైదులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మాజీ సర్పంచ్ పనస సైదులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## శేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన చిరుమర్తి

కట్టంగూర్, మే 18, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు ముక్కాముల శేఖర్ యాదవ్ మాతృమూర్తి ముక్కాముల గంగమ్మ మృతి చెందడంతో ఆదివారం నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి గంగమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, పెద్ది బాలనరసింహ గౌడ్, బీరెల్లి ప్రసాద్, నల్లమాద సైదులు, వడ్డే ఏసి సైదిరెడ్డి, జీడిపల్లి ఉపేందర్ రెడ్డి, పోగుల నరసింహగౌడ్, రాచకొండ యాదయ్య గౌడ్, పోగుల అంజయ్య, మునుగోటి ఉత్తరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల నూతన కార్యవర్గం

కట్టంగూర్, మే 18, ప్రభాతవార్త

బిజెపి కట్టంగూరు మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నీలం నాగరాజు గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శులుగా బసవోజు వినోద్ కుమార్ (కట్టంగూర్), ఊట్కూరి చిరంజీవి (ఎరసానిగూడెం), అయిత గోని శివగౌడ్ (కట్టంగూర్), మండల ఉపాధ్యక్షులుగా నర్సింగ్ సుధాకర్ గౌడ్ (అయిటిపాముల), జడిగల వీరస్వామి (దుగినవెల్లి), పందుల యాదయ్య (మునుకుంట్ల), చెరుకు నాగరాజు (కట్టంగూర్)లను నియమించినట్లు తెలిపారు. అదేవిధంగా మండల కార్యదర్శులుగా అనంతుల శంకర్ (ఐటిపాముల), పులకరం నాగరాజు (ఎరసానిగూడెం), దండంపెల్లి పద్మ (నారగూడెం), తేలు ప్రశాంత్( చెరువు అన్నారం), కోశాధికారిగా తేలు శోభ (గార్ల బాయిగూడెం)లను నియమించినట్లు తెలిపారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా నూతన కార్యవర్గం పనిచేయాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు నీలం నాగరాజు గౌడ్ సూచించారు.

## చిన్నారులను ఆశీర్వదించిన చిరుమర్తి



కట్టంగూర్, మే 18, ప్రభాతవార్త

కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన నిమ్మనగోటి రమేష్ అనితల కుమార్తె కుమారుడి నూతన పట్టు వస్త్రలంకరణ మహోత్సవానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనరసింహ గౌడ్, బీరెల్లి ప్రసాద్, నల్లమాద సైదులు, వడ్డే ఏసి సైదిరెడ్డి, పోగుల అంజయ్య, అంతటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన విచారణ గురువుగా బాలశౌరి



...ప్రభాత వార్త కేతేపల్లి మే 18

నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం కేతేపల్లి గ్రామ చర్చి జపమాల నందు నూతన గురువు విచారణ గురువు గురు శ్రీ దిబ్బపత్తిని బాలశౌరి పూల మాలతో శాలువాతో కేతేపల్లి గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించారు, చర్చి ఫాదర్ తిప్పపత్తిని బాలశౌరి మాట్లాడుతూ కేతేపల్లి గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు, త్వరలో చర్చి పనులు పూర్తి చేస్తానని అన్నారు, నేను కేతేపల్లి కి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు, నాకు బాధ్యతలు అప్పజెప్పిన విచారణ గురువు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, త్వరలో చర్చికి సంబంధించిన పనులు తొందరలో పూర్తి చేస్తానని అన్నారు, నాకు సహకరించిన క్రైస్తవులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మాదాను బాలస్వామి, పనల ఆరోగ్యయ్య, మాదాను విజయకుమార్, ఆర్లగడ్డ అమర్ కుమార్, కాకుమాను విజయ్ కుమార్, పోలిశెట్టి విజయ్ కుమార్, గంగారపు శౌరి, క్రైస్తవదళ సభ్యులు, గ్రామ క్రైస్తవులు, నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## షటిల్ బస్సులను ఆపడం సమంజసం కాదు

చిట్యాల, మే 18, ప్రభాతవార్త

హైదరాబాద్ నుండి చిట్యాల వరకు నడుస్తున్న షటిల్ బస్సులను నల్గొండ జిల్లా ఆర్టీసీ అధికారులు ఆపడం సమంజసం కాదని డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ అన్నారు. షటిల్ బస్సులను ఆర్టీసీ అధికారులు ఆపి ఇబ్బంది పెట్టిన విషయం తెలుసుకొని ఆయన ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లారు, ఎమ్మెల్యే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీసుకురాగా నల్గొండ రీజనల్ మేనేజర్ తో మాట్లాడి షటిల్ బస్సులు యధా విధంగా నడిపేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా దేవదాస్ ఎమ్మెల్యే, మంత్రి, ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

ఇల్లెందు అర్బన్, మే 18, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల పిలుపుమేరకు మే 20న ఇల్లెందులో జరుగు నిరసన ప్రదర్శనకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి ఎస్.ఎ.నభి,ఐఎన్టియుసి జిల్లా నాయకులు బి.వెంకటనారాయణ, టియుసిఐ ఇల్లందు ఏరియా కమిటీ కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, టీబీజీకేఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను, అమ్మకాలను ఆపాలని,కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్,స్కీమ్ వర్కర్లందర్నీ పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్టియు జిల్లా నాయకులు కొప్పుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు తాళ్లూరి కృష్ణ,బి ఆర్ టి యు జిల్లా నాయకులు ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటాలి

ఇల్లెందు అర్బన్, మే 18, ప్రభాతవార్త :




రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే సారయ్య అన్నారు. ఆదివారం నెంబర్ 2 బస్తీలో జరిగిన 4,5 వార్డుల శాఖ మహాసభలో సారయ్య మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాడేది సిపిఐ పార్టీ నేనని అన్నారు. ఎన్నికల్లో ఓడిన, గెలిచిన ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేనన్నారు . సిపిఐ సభ్యులు నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూడాలన్నారు. ప్రజా ఉద్యమాలే ఊపిరిగా ప్రజా పోరాటాలే ప్రాణంగా గత వంద సంవత్సరాలుగా సిపిఐ ప్రయాణిస్తుందన్నారు. ఓట్లు, సీట్లతో సంబంధం లేకుండా, ప్రజా సమస్యలే ఎజెండగా నిత్యం ప్రజల మధ్య నిలబడి పోరాడే పార్టీ సిపిఐ అని, శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని, దున్నేవాడికే భూమి దక్కాలని, శ్రమ, దోపిడీకి వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన పార్టీ సిపిఐ అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. అనంతరం నాలుగు, ఐదు వార్డులకు శాఖ కార్యదర్శిగా కొత్త రాజయ్య, సహాయ కార్యదర్శులుగా సారయ్య, పోలు వెంకటస్వామి, 23 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, భైరవేని సదానందం, మున్నాన్, గట్టయ్య,సరిత, మమత, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని

# వెంటనే మిల్లులకు తరలించాలి

**-కొనుగోలు కేంద్రాలలో లారీల కొరత లేకుండా చూడాలి**

**-జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

లారీల యాజమాన్యులతో మాట్లాడి లారీల కొరత లేకుండా తక్షణమే సంబంధిత కొనుగోలు కేంద్రాలలో లారీలు ఏర్పాటు






చేయాలని, రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు సరిపడ ఉన్నాయా , తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేస్తున్నారా లేదా అని అధికారులను అడిగి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలుసుకున్నారు. లారీ, ఓవర్ లారీలను పంపడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదివారం పోచంపల్లి మండలంలో కలెక్టర్ పర్యటించి జూలూరు పి . ఏ సి.ఎస్ కొనుగోలు కేంద్రాన్ని, పోచంపల్లి మండల కేంద్రంలోని పి. ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, శివారెడ్డి గూడెం లోని పి ఏ సి ఎస్ , ఐ.కె.పి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, దంతూరు గ్రామంలోని పి . ఏ . సి .ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. రైతులు పంచించిన ధాన్యాన్ని ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాల్లో ఉంటానికి వీలులేదని వెంటనే తరలించాలని కలెక్టర్ అధికారుల ఆదేశించారు. లారీల కొరత లేకుండా సంబంధిత యాజమానులతో మాట్లాడి తక్షణమే కొనుగోలు కేంద్రాలకు లారీలు ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. అదేవిధంగా రైతుల ధాన్యం తడిసిపోకుండా ముందస్తుగా టార్పాలిన్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్యాడి క్లీనర్ ల తో ధాన్యాన్ని శుభ్రపరిచి నాణ్యత గల ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు సూచించారు . రైతు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యం తేమశాతాన్ని పరిశీలించాలని, సదరు రైతు



వివరాలతో రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా రైతులను కూడా అప్రమత్తం చేయాలన్నారు. ధాన్యం కొనుగోల ప్రక్రియ వేగవంతంగా ఉండాలని సూచించారు. కలెక్టర్ వెంట అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నార్కట్పల్లి ప్రభాతవార్త మే 18

ఇటీవల బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన బొప్పని మారయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులదృష్ట అతని కూతురైన బొప్పని సైదమ్మ పదవ తరగతి (200506) బ్యాచ్ కు చెందిన స్నేహితులు 20,000/ రూపాయలను అందజేసి వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కలిగించారు. తోటి పూర్వ విద్యార్థుల దాతృత్వం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొడిగె స్వామి గౌడ్, రామోజు నాగ చారి, బింగి శ్రీనివాస్, నల్లబోతు శంకర్, పూలగోని శేఖర్, రాసమళ్ల శ్రవణ్, సోమనబోయిన శ్రీనివాస్, పల్లె శివ శంకర్, చిరుమర్తి యుగేందర్, చిరుమర్తి వెంకన్న, సోమనబోయిన నాగరాజు, గంజి లక్షి ్మ, సంగిశెట్టి సమీక్ష, సోమనబోయిన కవిత, శ్రీరామోజు కవిత (ఖమ్మం ), చెరుకుపల్లి రమేష్, ముంతా అనిత, గోపగోని కిరణ్, గోపగోని మహేష్, రాష్ట్ర ప్రశాంత్ రెడ్డి, యాస ప్రవీణ్ రెడ్డి, కోమటిరెడ్డి పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన సురేందర్‌రెడ్డి

చండూరు,18మే,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని టిసిఎస్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం భవాని మీ సేవ నిర్వాహకులు జూలూరు వెంకటేశం, పవిత్ర కుమార్తె, కుమారుడికి నూతన పట్టువస్త్రాలంకరణ వేడుక నిర్వహించారు. ఈ వేడుకకు తెలంగాణ ఉధ్యమాకారుడు కళ్లెం సురేందర్‌రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అదేవిదంగా బిజెపి చండూరు మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, నల్ల కృష్ణ, పాలకూరి శ్రీనివాసులు, బోయపల్లి వీరేశం, మధు, గుండ్రెడ్డి యాదగిరి రెడ్డిలు పాల్గొన్నారు.

## రాములును పరామర్శించిన చిరుమర్తి



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 18

నార్కెట్‌పల్లి మండలం యెల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సూర రాములు అనారోగ్యంతో నల్గొండ ఐకాన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదివారం ఆస్పత్రికి వెళ్ళి ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటి మాజి వైస్ చైర్మన్ జిల్లా నాయకులు కొండూరు శంకర్ తదితర నాయకులు ఉన్నారు.

## ముఖ్యసమన్వయ కర్తకు శుభాకాంక్షలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 18



బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలి బాటలో పార్టీని ముందుకు నడిపేందుకు పూర్తి కృషి చేస్తానంటున్న ఆ పార్టీ జాతీయ ముఖ్య సమన్వయకర్త (చీఫ్ నేషనల్ కోఆర్డినేటర్) గా నియమించబడిన ఆకాష్ ఆనంద్ బాటలో నడుస్తూ పూర్తి మద్దతునిస్తామని శుభాకాంక్షలు తెలిపారు బహుజన్ సమాజ్ పార్టీ జోనల్ కో ఆర్డినేటర్ కత్తుల కాన్షీరామ్. బహుజనలు ఉన్నతికి ఆకాష్ ఆనంద్ మార్గదర్శకత్వంలో ముందుకు సాగుతామని అన్నారు.




## ఘనంగా పెద్దమ్మతల్లి తిరునాళ్ళ మహోత్సవం

దమ్మపేట, మే 18 ప్రభాతవార్త:



మండల పరిధిలోని మొద్దులగూడెం ఎస్టీ కాలనీలో పెద్దమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం ఘనంగా జరుగుతున్నాయి. తిరునాళ్ల నేపథ్యంలో అమ్మవారిని స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మోరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరూ అమ్మవారి దయతో ఆయురారోగ్యాలతో, పాడి, పంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డ భాస్కర రావు, స్వర్ణాల శ్రీనివాసరావు, కుంచం మారేష్, మాటూరి సీతారామయ్య, కందుల వెంకటేశ్వరావు, మొగిలి వెంకటేశ్వరావు, నారం లక్షమయ్య, తోగర్త నాగు, గణపా రాము, దొండపాటి రామారావు, బొంతు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న కాంగ్రెస్ మండల, బ్లాక్ అధ్యక్షుల ఎన్నిక సమావేశం

దమ్మపేట, మే 18 ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ 5 మండలాల అధ్యక్షుల, బ్లాక్ అధ్యక్షుల ఎన్నికల సమావేశం ఈనెల 21న మండలంలోని పట్వారిగూడెం గ్రామంలో జరుగుతుందని ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇంచార్జి ఓ ప్రకటనలో తెలిపారు. పట్వారిగూడెంలోని చెలికాని ఆదమ్మ ఫంక్షన్‌హాల్‌లో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో జరుగు ఈ అధ్యక్షుల ఎన్నిక సమావేశానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య, జిల్లా అబ్జర్వర్‌లు డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ హాజరౌతారని అన్నారు. నియోజకవర్గ నాయకుల, మండల నాయకుల కార్యకర్తల సమక్షంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల అధ్యక్ష, బ్లాక్ అధ్యక్షుల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడిన అమ్మవార్ల దేవాలయాలు

అశ్వారావుపేట రూరల్, మే 18 ప్రభాతవార్త:

మండలంలోని పలు ఆలయాలు ఆదివారం భక్తులతో కిటకిటలాడాయి. మండల పరిధిలోని వినాయకపురం సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం అనేక మంది భక్తులు పూజా కార్యక్రమాలను, మొక్కుబడులను నిర్వహించుకున్నారు. అమ్మవారి ఆలయంలో ఉదయం నుండి భక్తులు వివిధ ప్రాంతాల నుండి అశ్వారావుపేట మండలంలోని అనేక గ్రామాలతో పాటు దమ్మపేట, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల ప్రజలు పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అదే విధంగా జిల్లా సరిహద్దు ప్రాంతంలోని మారుమూల అటవీప్రాంతంలో ఉన్నటువంటి గుబ్బలమంగమ్మ తల్లి ఆలయంలో భక్తులు సందడి చేశారు. అశ్వారావుపేట, దమ్మపేట, ముల్కలపల్లి, సత్తుపల్లి, పశ్చిమగోదావరి జిల్లా జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, బుట్టాయిగూడెం, విజయవాడ తదితర ప్రాంతాల నుండి అనేక మంది భక్తులు వివిధ వాహనాల్లో వచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమ మొక్కుబడులను చెల్లించుకొని అన్నసంతర్పణ కార్యక్రమాలు జరుపుకున్నారు.



# రాష్ట్ర ప్రభుత్వానికి ప్రపంచ అందాల పోటీల నిర్వహణపై ఉన్న శ్రద్ధ ధాన్యం కొనుగోలుపై లేదు

**- బొంతు రాంబాబు**

వైరా,మే18,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలుపైన సరైన శ్రద్ధ కనబరచడం లేదని, ఇదే సమయంలో ప్రపచం సుందరి అందాల పోటీల నిర్వహణపైన మంత్రులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచడం దురదృష్టకరమని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో పైడిపల్లి సాంబశివరావు అధ్యక్షతన జరిగినత ఎలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కమిటీ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస ఏర్పాట్లు చేయలేదని, నెలలు తరబడి రైతులు ధాన్యం అమ్ముకోవడానికి పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాసులు పైన రైతులు వడదెబ్బ తగిలి మరణించిన ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సకాలంలో పూర్తి చేయుటకు రాష్ట్ర మంత్రులు శ్రద్ధ కనబరచడం లేదన్నారు. ప్రపంచ సుందరి అందాల పోటీల నిర్వహణ పైన చేస్తున్న ఖర్చు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు సమకూర్చేందుకు ఉపయోగించి రైతులు ఇబ్బందులు తొలగించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అకాల వర్షాలతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసిన ధాన్యం తడిసి ఇబ్బందులు పడుతున్నా మంత్రులు సమీక్ష సమావేశాలు నిర్వహించడం తప్ప కొనుగోలు కేంనరదాల్లో సమస్యలు పరిష్కారం చేయడం లేదని, మిల్లర్ల దయ దాక్షణాలపై ఆధారపడి ధాన్యం కొనుగోలు జరుగుతుందని అన్నారు. మరో పది రోజుల్లో నైరుతి రుతుపవనాలు వస్తాయని వాతావరణశాఖ ప్రకటించిన నేపద్యంలో ధాన్యం కొనుగోలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మరో 30 రోజులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉంటాయని సమీక్ష సమావేశంలో ప్రకటించారని అంటే మరో నెల రోజులు ధాన్యం రైతులు పడిగాపులు భరించాలా అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర మంత్రులు సందర్శించి ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని కోరారు. అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర తెలతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, గోపవరం సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య, హరి వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి, శివాజి తదితరులు పాల్గొన్నారు.




# రైతులు విత్తనాల ఎంపిక కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

**- నాణ్యమైన విత్తనాలను అధికృత డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలి**

**- విత్తన షాపు నుండి విధిగా రసీదును తీసుకోవాలి**

**- నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోవద్దు**

**- కామేపల్లి ఏవో బి.తారా దేవి**



కామేపల్లి, మే 18 ప్రభాతవార్త:

వర్షాకాలం సమీపిస్తున్న తరు ణంలో రైతులు నాణ్యమైన వి త్తనాల ఎంపిక, కొనుగోలులో జాగ్రత్తలను పాటించాలని కా మేపల్లి మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి కోరారు. విత్తనాల కొనుగోలు సమయం లో పాటించాల్సి న జాగ్రత్తలను ఆదివారం ఆమె వివరించారు. లైసెన్స్ గల డీలర్ల వద్ద నుంచే కొనుగోలు చేయాలని, వ్యవసా య శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్ల వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. బిల్ తీసుకోవడం తప్పనిసరి అన్నా రు. తెలియని డీలర్ల వద్ద విత్త నాలు కొనవద్దని కొనుగోలు స మయంలో బిల్లును తప్పనిసరి గా తీసుకోవాలన్నారు. బిల్ పై డీలర్, రైతు సంతకాలు ఉండా లని కోరారు. రైతులు బిల్ ( రశీద్ ) ను భద్రపరచుకోవా లన్నారు. బిల్లును పంట కాలం పూర్తయ్యేంత వరకు భద్రపర చు కోవాలని అవసరమైనప్పు డు అది ఆధారంగా ఉపయో గపడుతుందని పేర్కొన్నారు. నాణ్యమైన రకాలను మాత్రమే ఎంచుకోవాలని, స్థానిక పరిస్థి తులకు అనుకూలమైన, మం చి దిగుబడి ఇచ్చే, మార్కెట్లో పేరు పొందిన కంపెనీల విత్త నాలను మాత్రమే తెలుసుకో వాలన్నారు. లైసెన్స్ లేని వ్యా పారుల నుండి కొనవద్దని, గ్రామాల్లో తిరుగుతూ విత్తనా లు విక్రయించే, బిల్లులు ఇవ్వ ని వ్యాపారులను చూసిన వెం టనే వ్యవసాయ అధికారులకు సమాచారం అందజేయాలని అన్నారు. అలా కొనుగోలు చే యడం ద్వారా మోసపోవచ్చు ని తెలిపారు. బీ.టీ. III పత్తి విత్తనాల విషయంలో అప్ర మత్తంగా ఉండాలని, గడ్డి మందు తట్టుకునే రకాలుఖి అంటూ బీ.టీ. III విత్తనాలు అమ్ముతున్నవారిని గుర్తించి నపుడు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. అవి భారత ప్రభుత్వం నుంచి అనుమతి లేని విత్తనాలని తయారీ, విక్రయమే కాకుండా కొనుగోలు చేసిన రైతు కూడా చట్టపరంగా బాధ్యతవహించా ల్సి వుంటుదని అన్నారు. అడ్వాన్సు లు వసూలు చేస్తే సమాచారం ఇవ్వాలని సూచిం చారు. ఎవరైనా డబ్బు అడ్వా న్సు గా తీసుకుంటూ విత్తనాలు విక్రయిస్తే, వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజే యాలని అన్నారు. రైతులు గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే అధీకృ త డీలర్ల వద్ద నుండి బిల్ తీసుకొని కొనుగోలు చేయా లని తారా దేవి అన్నారు.

# పిఓబి రైతులకు రుణాలు ఇవ్వాలి

**- సొసైటీ డైరెక్టర్ కొత్తూరి రామారావు**

కారేపల్లి మే 18 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ లో ప్రొహిబిషన్లో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులకు తిరిగి రుణాలు అందజేయాలని కారేపల్లి సహకార పరపతి సంఘం డైరెక్టర్ కొత్తూరి రామారావు కోరారు. ఆదివారం కారేపల్లి లో ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి, కొందరి సర్వే నెంబర్లు ప్రభుత్వ నిషేధిత జాబితాలో ఉన్నాయని, వారికి రుణమాఫీ అమలైందని ,కానీ తిరిగి రుణాలు మంజూరు చేసే క్రమంలో కారేపల్లి లోని డిసిసిబి బ్యాంకు ఇవ్వడం లేదని వాపోయారు. ఈ విధమైన సమస్య కలిగిన సుమారు 100 మంది రైతులు మండలంలో ఉన్నారని, వారు డిసిసిబి బ్యాంకులో సమస్యను ఎదుర్కొంటున్నారన్నారు. కారేపల్లి లోని ఎస్బిఐ, ఏపీజీవీబీ బ్యాంకులో రుణాలు అందజేస్తున్న తరుణంలో డిసిసిబి బ్యాంకు ఇలా రుణాలు నిరాకరించడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. డిసిసిబి ఉన్నతాధికారులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించి ఈ సమస్యను పరిష్కరించి ,నిషేధిత జాబితాలో ఉన్న రైతులకు రుణాలు కల్పించాలని కోరారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

# పాసుపుస్తకం కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి

**- ఏవో బట్టు అశోక్ కుమార్**

కారేపల్లి మే 18 ప్రభాతవార్త:



పట్టాదారు పాసు పుస్తకం కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్టర్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ అన్నారు. కారేపల్లి లో ఏవో మాట్లాడుతూ కారేపల్లి మండలం సింగరేణి, పేరుపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతు సోమవారం మండల వ్యవసాయ అధికారి కార్యాలయానికి వచ్చి ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలన్నారు. అందుకు రైతులు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డుకి అనుసంధానంగా ఉన్న మొబైల్ ఫోను తమ వెంట తీసుకొని రావాలన్నారు. లేనియెడల కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఏ పథకం కూడా వర్తించదనీ ,అదేవిధంగా పిఎం కిసాన్ డబ్బులు జమ చేయబడవు అని తెలిపారు. అదేవిధంగా పట్టాదార్ పాస్ పుస్తకం కలిగిన ప్రతి రైతు కూడా రైతు గుర్తింపు కార్డు తీసుకొనవలేనని, లేనియెడల కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలకు అర్హత లభించదనీ ఏవో పేర్కొన్నారు.

# ఫాదర్ వినయ్‌కి ఘన సన్మానం

**- సాంప్రదాయబద్ధంగా వీడ్కోలు**

కామేపల్లి, మే 18 ప్రభాతవార్త:



కామేపల్లి ఆర్.సి.యం చర్చి సంఘస్తులు ఫాదర్ గారి వినయ్ ను ఆదివారం శాలు వా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సింగరేణి విచారణ గురువులు, స్థానిక చర్చి ఫాదర్ వినయ్ ముదిగొండ మండలం బాణాపురంకు బదిలీ కావ డంతో సంఘస్తులు ఘనంగా సన్మానించా రు. రెండేళ్ల పాటు వారు అందించిన సేవ లను ప్రశంసించారు. ఫాదర్ వృత్తికే విన య్ వన్నెతెచ్చారని అన్నారు. సంఘ అభ్యు న్నతికి చర్చి అభివృద్ధికి ఎనలేని విధంగా సేవలు అందించారని అభినందించారు. సాంప్రదాయ బద్ధంగా వీడ్కోలు పలికారు. రెండేళ్లపాటు తనకు సహకరించిన సం ఘంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఫాద ర్ వినయ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తె లిపారు. తొలుత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జీసస్ సందేశాన్ని ఫాదర్ వివరించారు. ఘనంగా నిర్వహించిన ఈ సన్మానోత్స వ కార్యక్రమంలో పంతులు శీల పాక వీరభద్రం, సంఘస్తులు చిలుముల ఆనందరావు, శీలపాక శేషయ్య, మార్క పుడి రాంబాబు, బుట్టి ప్రభాకర్, చిలు ముల రమేష్, గోపి ఆర్యన్, మాధవి, సునీ త, చిలుముల ఉపేంద్రమ్మ, శీలపాక స త్యవతి, ప్రమీల, చిప్పలపల్లి నాగలక్ష్మి, స్వ రూప, కురపమ్మ, సైదమ్మ, దొడ్డిగర్ల ఆరో గ్యం, కురం రాంబాయమ్మ, చిలుముల భాగ్యమ్మ, రీనా, చిట్టి, మేదర లక్ష్మి, చిప్ప లపల్లి సింగ్, చిప్పలపల్లి కీర్తి, కుమారి, షా హినా తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ శుభకార్యాలకు హాజరైన మాజీ జెడ్పిటిసి కట్టా

కల్లూరు, మే 18, ప్రభాతవార్త:









కల్లూరు మండలం తెలగవరం, చిన్న కోరుకొండి గ్రామాలలో శనివారం జరిగిన పలు వివాహ శుభకార్యాలకు మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ లు కస్తాల రాజేంద్రప్రసాద్, నామా రాధమ్మ, లక్ష్మీనారాయణ, గ్రామ బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, తాళ్లూరి శ్రీనివాసరావు, పుసులూరి శ్రీనివాసరావు దేవభక్తుని వీరరాఘవ చౌదరి ముత్తారావు, సతీష్, నాగయ్య పాల్గొన్నారు.

## సీనియర్ గ్రూప్ ఈత పోటీలకి క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలి...

**- స్విమ్మింగ్ సెక్రటరీ జి.హనుమంత రాజు**

కొత్తగూడెం టౌన్, మే 18 ప్రభాతవార్త:

ఈనెల 25 వ తేదీన సికింద్రాబాద్ లోని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్విమ్మింగ్ పూల్ లో జరగనున్న సీనియర్ గ్రూప్ రాష్ట్రస్థాయి ఈత పోటీలకు అర్హత కలిగిన క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ జి.హనుమంత రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పేర్లు నమోదు చేసుకునే క్రీడాకారులు 98669 23395, 99080 53539 నెంబర్లకు కాల్ చేసి వివరాలు తెలపాలన్నారు.

## ప్రధమ చికిత్స మాత్రమే నిర్వహించాలి

ఇల్లందు, అర్బన్, మే 18, ప్రభాతవార్త:



ఆర్.ఎం.పి ఎంపీలు ప్రధమ చికిత్సకి పరిమితం కావాలని ఇల్లందు డివిజన్ నూతన అధ్యక్షులు కాంతారావు అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఆర్.ఎం.పి పి.ఎం.పి సోదరులు ప్రభుత్వా నిబంధనలకు అనుకూలంగా కట్టుబడి ఉండాలన్నారు. ప్రధమ చికిత్స మాత్రమే నిర్వహించాలని, అర్హతకు మించి వైద్యం చేయరాదని తెలిపారు. గ్రామీణ వైద్యుల సహాయ సంఘం సమావేశం జూన్ 1న నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశానికి ప్రతి ఒక్క గ్రామీణ వైద్యుడు తప్పకుండా హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు,ఎస్.కె అన్వర్ పాషా, కార్యదర్శి మోహన్ రావు, కోశాధికారి పివి భద్రం , సహాయ కార్యదర్శి కిరణ్ కుమార్, ప్రచార కార్యదర్శిలు రవికుమార్, లక్ష్మణ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సీనియర్ వైద్యులు, గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ శుభకార్యానికి హాజరైన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి.

ముదిగొండ ప్రభాతవార్త:



ముదిగొండ మండలం లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం వివిధ శుభకార్యాలకు హాజరయ్యారు. మొదట గా కట్టకూరు గ్రామానికి చెందిన కొమ్ము ఉపేందర్ ద్వితీయ కుమారై వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను బహుకరించారు. అనంతరం ముదిగొండ గ్రామానికి చెందిన మందారపు లక్ష్మీనరసయ్య మనవడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వల్లభి గ్రామంలో బోనం ఎత్తుకున్న మంత్రి పొంగులేటి సతీమణి మాధురి.

ముదిగొండ ప్రభాతవార్త:



మండల పరిధిలోని వల్లభి గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంతమహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా జల బిందెల కార్యక్రమానికి మంత్రి పొంగులేటి అనుచరుడు వట్టికూటి సైదులు ఇంటికి ముఖ్యఅతిథిగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధురి హాజరై బోనం ఎత్తుకున్నారు అనంతరం స్వామివారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బిచ్చల బిక్ష బిచ్చల వెంకటేశ్వర్లు, బెల్లంకొండ దాసు, సువర్ణపురం మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యలతో ఆత్మీయ సమ్మేళనం

కల్లూరు, మే 18, ప్రభాతవార్త:




ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా కల్లూరు పట్టణ ప్రముఖులు పసుమర్తి చందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా జూన్ 8వ తారీఖున కల్లూరు పట్టణంలో నిర్వహించు ప్రమాణ స్వీకారానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ హాజరవుతున్న నేపథ్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయుట గురించి కల్లూరు పట్టణంలోని హిమాలయ ఫంక్షన్ హాల్ నందు కల్లూరు డివిజన్ పరిధిలోని ఆరు మండలాల ఆర్యవైశ్య సోదరులతో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ పరిధిలోని ఆరు మండలాల ఆర్యవైశ్య మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులు, ఆర్యవైశ్య సోదరులు తదితరులు పాల్గొన్నారు.




# సత్తుపల్లిలో వర్షం... చల్లబడ్డ వాతావరణం...

సత్తుపల్లి మే 18 ప్రభాతవార్త :



గత కొన్ని రోజులుగా వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రతరంగా ఉండటంతో ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలకు ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో పాటు తీవ్రమైన గాలి దుమ్ముతో కురిసిన వర్షానికి ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఈ వర్షం సత్తుపల్లి పట్టణంతోపాటు మండలంలో పలు గ్రామాల్లో వర్షం గంటకు పైగా కురవటంతో చుట్టుపక్కల గ్రామాల్లో సైతం వాతావరణం చల్లబడింది. అకాల వర్షం ప్రభావం మూలంగా కొన్ని ప్రాంతాల్లో కోసిన వరి ఎండబెట్టటానికి కళ్ళల్లో ఉండగా ఈ వర్షం వల్ల తడిసి ముద్దయినట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగానే దేశంలో ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ ( ఐ ఎం డి ) పేర్కొంది. సాధారణంగా రుతుపవనాలు జూన్ మాసంలో ప్రవేశిస్తుంటాయి కానీ ఈసారి ముందుగానే రుతుపవనాలు వస్తాయని ఐఎండి విభాగం ప్రకటించడంతో ఈ ఏడాది వర్షపాతం అత్యధిక స్థాయిలో నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలుపుతుంది. దీన్ని బట్టి ఈ ఏడాది వాతావరణం కూడా ముందుగానే చల్లబడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియంను సందర్శించిన పొంగులేటి మాధురి

*కల్లూరు, మే 18, ప్రభాతవార్త:*



గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం కల్లూరు క్రీడా ప్రాంగణమును ఆదివారం పొంగులేటి మాధురి సందర్శించారు. చిన్న పిల్లలతో మాట మంచి పంచు కోని వారికి కావలసిన చిల్డ్రన్ పార్క్ చిన్నపిల్లల ఆటల వస్తువులను ఏర్పాటు చేయటానికి పిల్లల కోరిన వెంటనే ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి నిధుల నుండి పిల్లలకు కావలసినటువంటి జారుడు బల్లలు, స్ప్రింగ్ బోర్డులు, రొటేటింగ్ వీల్స్, స్ప్రింగ్ బోర్డ్స్ అన్నిటిని ఏర్పాటు చేయటానికి ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా క్రీడా ప్రాంగణమునకు వచ్చే చిన్నపిల్లల తల్లిదండ్రులు వాకర్స్ అందరు కూడాను హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి తుంబూరు సునీల్ రెడ్డి , స్టేడియం అడ్మినిస్ట్రేటర్ పసుపులేటి వీర రాఘవయ్య, షటిల్ కోచ్ తలపు రెడ్డి గౌతమ్ రెడ్డి, కబడ్డీ కోచ్ జి శ్రీనివాస్, అథ్లెటిక్స్ ట్రైనర్ నల్లగట్ల నాగబాబు, కల్లూరు ఉపాధ్యాయులు వేముల శ్రీనివాస్, తిరుమల, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొడసేన విజయ్ కుమార్, కల్లూరు మండల గేమ్స్ కమిటీ మెంబర్స్, సీనియర్ క్రీడాకారులు పాల్గొని పొంగులేటి మాధురికి స్వాగతం పలికి, ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యం ప్రభుత్వాలు అందించాలి

**-ప్రముఖ న్యాయవాది కొల్లి సత్యనారాయణ వెల్లడి**

**-విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిభిరం**

**నేలకొండపల్లి, మే 18 ప్రభాతవార్తః**






కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యం అందించాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రముఖ న్యాయవాది కొల్లి సత్యనారాయణ వెల్లడించారు. ప్రభుత్వం చేయలేని సేవా పనులను ఎన్‌జిఆర్ ఫౌండేషన్ వంటి స్వచ్ఛంద సంస్థలు చేపట్టడం ఎంతో అభినందనీయమని ఆయన చెప్పారు. ప్రజా సేవలో ఎన్‌జిఆర్ ఫౌండేషన్ వంటి సంస్థలు ప్రజలకు మరింత సేవలను అందించాలని ఆయన చెప్పారు. ఆదివారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం (రావెళ్ళ భవన్) నందు ఎన్‌జిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిభిరంను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఈ వైద్య శిభిరంలో ఐలమ్మ ట్రస్టు చైర్మన్ బుగ్గవీటి సరళ మాట్లాడుతూ మహిళలు, పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఎన్‌జిఆర్ ఫౌండేషన్ వంటి సంస్థలు వైద్య సేవలు నిరంతరం అందించాలని ఆమె చెప్పారు. ఈ ఉచిత మెగా వైద్య శిభిరంలో దాదాపు 322 మందికి ఉచితంగా వైద్య సేవలను వైద్యులు అందించారు. ఇందులో 92 మందికి జనరల్ వైద్య సేవలు, 48 మందికి గుండె సంభందిత వైద్య సేవలు, 28 మందికి చెవి, ముక్కు, గొంతు సంభందిత వైద్య సేవలు, 47 మందికి ఎముకలు, కీళ్ళ వైద్య సేవలు, 31 మందికి న్యూరాలజీ వైద్య సేవలు, 17 మందకి కిడ్నీ సమస్యలు, 12 మందికి జనరల్ సర్జరీ విభాగం, 47 మందికి కంటి వైద్య సేవలను వైద్యులు అందించారు. ఈ వైద్య శిభిరంలో వైద్యులు డాక్టర్ ఏటుకూరి రామారావు (ఎంబిబిఎస్), డాక్టర్ లింగ సాయిభార్గవ (ఎండి డిఎం కార్డియాలజీ), డాక్టర్ వినోదబాబు (ఎండి డిఎం నెఫ్రాలజీ), డాక్టర్ అభిషేక్ దొంతుల (ఎమ్మెఎస్ ఎంసిహెచ్ న్యూరో సర్జరీ), డాక్టర్ వినూష (ఎండి డిఎం న్యూరాలజీ), డాక్టర్ బుగ్గవీటి గౌతం (ఎంబిబిఎస్, ఎంఎస్, ఆర్థోపెడిక్), డాక్టర్ పి.చంద్రశేఖర్ (ఎంబిబిఎస్, ఎంఎస్) డాక్టర్ గుడిపూడి రాజేష్ (ఇఎన్‌టి), డాక్టర్ కొల్లి అనుదీప్ (ఎండి), డాక్టర్ కురెల్లి పవన్ కళ్యాణ్ (ఎంబిబిఎస్) రోగులకు వైద్య సేవలను అందించారు. ఈ ఉచిత వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, కార్యదర్శి కేవి రామిరెడ్డి, సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, తోట వెంకట్రావు, గుత్తా లక్ష్మీనర్సయ్య, కొంగర నారాయణరావు, మందడపు శ్రీనివాసరావు, దండా సూర్యనారాయణ, చెరువు నర్సింహరావు, షేక్.జమాల్‌పాషా, షేక్.రహీం, బెల్లం లక్ష్మీ, రచ్చ నర్సింహరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, ఈగ అనీల్‌కుమార్, సాయిబాబు, సామాల మల్లిఖార్జున్, గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, రమ తదితరులు




# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి

**నేలకొండపల్లి, మే 18 ప్రభాతవార్తః**



అమ్మగూడెం గ్రామంకు చెందిన పసుపులేటి సత్యనారాయణ, అరుణ దంపతుల కుమార్తె వివాహ మహోత్సవంకు ఆదివారం హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నూతన వధూవరులు చంద్రిక, హరీష్‌లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోఎవిందరావు, బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, మామిడి వెంకన్న, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, జెర్రిపోతుల అంజని, గుండా బ్రహ్మం, చిట్టెంశెట్టి వెంకటేష్, కడియాల శ్రీనివాసరావు, నర్రా పూర్ణ, అడపాల రామారావు, కుక్కల హనుమంతరావు, మంకెన వెంకటేశ్వరరావు, చింతనిప్పు సైదులు, కడియాల నరేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, తేజావత్ కోటేశ్వరరావు, గండు జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం శాంతియుతంగా ఉద్యమిద్దాం..

**- రాజ్యాంగ పరిరక్షణ కోసం చేయిచేయి కలుపుదాం...**

**- ఆర్పీవీ సంస్థ ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలీ**

**కూసుమంచి, మే 18 (ప్రభాతవార్త) :**





భారతదేశ వ్యాప్తంగా గల ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం ముస్లిం మైనారిటీ హక్కుల సాధన కోసం, రాజ్యాంగ పరిరక్షణ వేదిక కమిటీలను దేశవ్యాప్త విస్తరణలో భాగంగా మనమంతా చేయి చేయి కలుపుతూ ముందుకు సాగుదామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు...ఆదివారం ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఐక్య సన్నాహక సమావేశంలో సయ్యద్ సాదిక్ ఆలీ మాట్లాడారు. (ఆర్పివీ) సంస్థలో నాయకులుగా, సభ్యులుగా వ్యవహరింపచేస్తూ భారతదేశ వ్యాప్త కమిటీలను నియమించుకుంటూ వెళ్లేందుకు సంకల్పించుకున్నామని అన్నారు. ముందుగా తెలంగాణ రాష్ట్రంలో త్వరిత గతిన కమిటీల నిర్మాణంతో పాటు సమీప రాష్ట్రాలలో తమ కార్యచరణ మొదలు కానుందని ఆయన అన్నారు. పాలేరు నియోజకవర్గంలో మస్జిద్ ల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఒక్కో మజీద్ కు లక్ష రూపాయలు చెక్కులను అందించినందుకు గాను, తమ సంస్థ ఆధ్వర్యంలో కృతజ్ఞత ర్యాలీని భారీగా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అండగా నిలిస్తే వారికి కృతజ్ఞత సభలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం కూసుమంచి సీఐ సంజీవ్ మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణ వేదిక నూతన కమిటీల ఏర్పాటులో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప కార్యమని, ఒకవైపు రాజ్యాంగ పరిరక్షణను రక్షించుకుంటూ.. మరోవైపు పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న సయ్యద్ సాదిక్ ఆలికు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నానని అన్నారు. ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, ఆసిఫ్, అజహరుద్దీన్, లాడెన్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో రోగులకు మజ్జిగ పంపిణీ



**నేలకొండపల్లి, మే 18 ప్రభాతవార్తః**

ఎన్‌జిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నందు జరిగిన ఉచిత మెగా వైద్య శిభిరం నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకటరామారావు ఆధ్వర్యంలో రోగులకు ఉచితంగా మజ్జిగను పంపిణీ చేసారు. ఈ మజ్జిగను దాత కొడాలి భాస్కరరావు వితరణగా అందచేసారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఉపాధ్యక్షుడు తెల్లగొర్ల లింగస్వామి, కార్యదర్శి జివి రమణ గుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, సభ్యులు దేవరశెట్టి లక్ష్మణరావు, కొంగర నారాయణరావు, చిట్ల భాస్కరరెడ్డి, షేక్.ఖాసీంసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# షూటింగ్ పోటీల్లో కూసుమంచి యువతికి రజతం

**కూసుమంచి, మే 18 (ప్రభాతవార్త) :**




షూటింగ్ పోటీల్లో కూసుమంచి మండలంకు చెందిన యువతి అద్భుతమైన ప్రతిభ కనబర్చి రజత పతకాన్ని అందుకుంది. ఎంతో మంది పోటీ పడిన ఈ రేసులో అద్భుత ప్రదర్శన ఇచ్చిన యువతి రెండవ స్థానంలో నిలిచి పతకం సాధించింది. గత డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు ఎంతో ప్రతిష్టత్మాకంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీలలో ఖమ్మం జిల్లా, కూసుమంచి గ్రామానికి చెందిన మారియాకు 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ సీనియర్ ఉమెన్స్ విభాగంలో రజత పతకం సాధించిందని మారియా తండ్రి ఖదీర్ తెలిపారు. ఆదివారం పోటీలలో గెలుపొందిన విజేతలకు పతక ప్రధానోత్సవ కార్యక్రమం, గచ్చిబౌలి లోని సాట్స్ షూటింగ్ రేంజ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పిస్తోల్ షూటర్, అర్జున అవార్డు గ్రహీత, ఒలింపియన్ ఇషా సింగ్ పాల్గొని విజేతలకు పతకాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో షూటింగ్ రేంజ్ ఏఓ వెంకటేశ్వర్లు, రేంజ్ చీఫ్ కోచ్ వారణాసి సందీప్ కుమార్, తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ సెక్రటరీ జె. కిరణ్, ఇషా సింగ్ తండ్రి సచిన్, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్నాళ్లీ ప్రదక్షిణలు

**మాభూమి మాకిప్పించండి మహాప్రభో..**
**సొమ్ము ఒకరిది..సోకు మరొకరిది..**
**భూమి లేకపోయినా పట్టాదారు పాస్ పుస్తకాలు చేయించుకున్న దుస్థితి..**
**10 ఏళ్లలో 15 లక్షల ప్రభుత్వ ఖజానాకు గండి ..**
**అసలు భూ బాధితులకు పట్టాలు మంజూరు కాక నానా అవస్థలు...**
**చోద్యం చూస్తున్న జిల్లా అధికార యంత్రాంగం..**





**చింతకాని, ప్రభాతవార్త**

సుమారు 12 ఎకరములు భూమిని రెవెన్యూ అధికారులను సైతం బురిడీ కొట్టించి అక్రమంగా తన తన కుటుంబ సభ్యుల పేరుపై రెవెన్యూ రికార్డులోకి ఎక్కించుకొని దర్జాగా అనుభవిస్తున్నాడో అధికార పార్టీ కి చెందిన బడా నేత.... సదరు భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలు పొందడమే గాక రైతుబంధు పీఎం కిసాన్ యోజన ల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి మంజూరయ్యే లక్షల రూపాయలను తమ జేబులో వేసుకుంటున్న పరిస్థితి... యమ దర్జాగా నాకు ఎదురు బెదురే లేదు అన్నట్టుగా చెట్టా పట్టలేసుకొని తిరుగుతూ అమాయక పేదల రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న దౌర్భాగ్య దుస్థితి కి అధికార పార్టీ నేత తీరు చూస్తే సొమ్ము ఒకరిది ..సోకు మరొకరిది అనే రీతిలో ఉందంటే అతిశయోక్తి కాదు.... అసలు రైతుల కోడు పట్టించుకోకుండా అధికార యంత్రాంగం చేస్తున్న నిరక్ష వృష్ల తీరు ప్రశ్నార్థకంగా మారింది...


చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామములో గ్రామానికి చెందిన గుగ్గిల రమేష్ , ఓమిన బోయిన వీరస్వామి,దండ సీతారాములు వీరితోపాటు మరికొందరికి రేపల్లెవాడ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 35, 45, 47, 67, 68 ,70 ,74 లలో 12 ఎకరాల భూమి ఉన్నది. వీరి అమాయకత్వం ను ఆసరాగా మలుచుకు అధికార పార్టీ కి చెందిన ఓ బడా నేత గ్రామంలో క్షేత్రస్థాయిలో తనకంటూ ఎటువంటి భూమి లేకున్నా ఏకంగా సుమారు 12 ఎకరాల భూమినితనది కాని భూమిని తనతో పాటు తన కుటుంబీకుల పేరు తో పట్టాదారు పాస్ పుస్తకాలు చేయించుకున్నడని బాధితులు రైతులు ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. వాస్తవానికి ఆ బడా నేతకు క్షేత్రస్థాయిలో భూమి లేకపోయినప్పటికీ రెవెన్యూ అధికారులను ప్రసన్నం చేసుకుని మాభూమిని రికార్డులో ఎక్కించుకొని రెవెన్యూ అధికారులను సైతం బురిడీ కొట్టించటం జరిగిందని వారు తెలిపారు. సుమారు 12 ఎకరాల భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయించుకున్నాడనీ బాధితులు తెలిపారు. వీరికి సంబంధించిన భూమిని రెవెన్యూ రికార్డులోకెక్కించుకొని పట్టాదారు పాస్ పుస్తకాలు చేపించుకుందామని బాధిత రైతులు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షి ణలు చేసిన గాని వీరు గోడును పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు అని కన్నీటి పర్యంతం అవడం పరిస్థితిని అద్దం పడుతుంది. ఇది ఇలా ఉండగా ఈ సర్వే నెంబర్లలో ఉన్నటువంటి భూమి ఆర్ ఎస్ఆర్కు కంటే ఎక్కువగా బడా నేత ఎక్కించుకోవడంతో బాధిత రైతులకు పాస్ పుస్తకాలు రాక నాన అవస్థలు పడుతున్నారు. ఆ బడా నేత కు ఉన్న విస్తీర్ణం కంటే ఎక్కువుగా విస్తీర్ణం మించి రెవెన్యూ అధికారులు పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేసినారు తద్వారా లేని భూమికి పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందడం జరిగిందన్నారు. ఈ బడా నేత కుటుంభికులు మొత్తానికి సాగులో ఉన్న విస్తీర్ణం కంటే రెట్టింపు పట్టాదారు పాస్ పుస్తకాలు పొందడం ద్వారా మాకు పట్టాదారు పాస్ పుస్తకాలు కాకుండా పోతున్నాయని వారు వాపోతున్నారు. అంతేకాకుండా తద్వారా రైతుబంధు ,పంట నష్టపరిహారం ,రుణమాఫీ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం ఇతరత్ర పథకాలు ద్వారా అదనంగా లబ్ధి పొంది ప్రభుత్వ ఖజానాకు లక్షల్లో తీవ్ర నష్టం కలిగించడం జరిగిందన్నారు. నిజమైన మా లబ్ధిదారులకు పట్టాదారు పాసు పుస్తకాలు పొందలేకపోవుట చేత రైతుబంధు పంట నష్టపరిహారం కోల్పోయామని బాధితులు ఆవేదనతో అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్ ఎస్ సర్ విస్తరణము ఎక్కువగా నమోదు అవుటచేత సాదా బైనామాలు ద్వారా సాగులో ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం పొందలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇదేమిటి మా భూమి మాకు ఇప్పించండి అని మేము మొరపెట్టుకుంటే మీకు ఎట్టి పరిస్థితి లో కూడా భూమి ఇచ్చేది లేదు మీరు దిక్కున్న కాడ చెప్పుకొండి అంటూ అ బడ నేత హల్చల్ చేస్తున్న దుర్మార్గపు పరిస్థితి ఉందనీ అదే విధంగా ఒకవైపు అధికారులను, మరో వైపు బాధితులమైన మమ్ములను బెదిరిస్తున్న సంఘ టనలు అనేకమని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర సర్వే నిర్వహించి ఏ సర్వే నెంబర్లు ఎంత విస్తరణము సాగులో ఉన్నారో నిర్ధారించి ఎక్కువ విస్తీర్ణమును నమోదు చేయించుకుని రెవెన్యూ అధికారులను బురిడీ కొట్టించి ఎక్కువ విస్తీర్ణం నమోదు చేయించుకొని భూమిని తొలగించి నేటి వరకు రైతుబంధు, పంట నష్టపరిహారం, ద్వారా అదనంగా పొందిన ధనమును రికవరీ చేసి వక్ర మార్గంలో పాస్ పుస్తకాలు చేయించుకున్నందుకు అట్టివారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోగలరని బాధితులు ముక్తకంఠతో కోరుతున్నారు.

**విచారణ చేసి చర్యలు తీసుకుంటాం : తాసిల్దార్ కూరపాటి అనంతరాజు**

పాతర్లపాడు లో ఓ బడా నేత 12 ఎకరాలు భూమిని వక్రమార్గంలో పట్టాదారు పాస్ పుస్తకాలు చేయించుకున్నాడని దానిపై తాసిల్దార్ కూరపాటి అనంతరాజును వార్త వివరణ కోరగా ఈ విషయం పై రైతులు దరఖాస్తు అందిందని పూర్తిస్థాయిలో విచారించి తగు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు

## మరమ్మతు నిధులు మంజూరైనా ప్రారంభం కాని పనులు!

**దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించట్లేదా!**
**మరమ్మత్తుల పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు?**
**కళాశాల పున ప్రారంభం అయ్యేలోపు పనులు పూర్తయ్యేనా!**
**గదుల పైస్లాబ్ పెచ్చులు ఊడిన వైనం..**






**కారేపల్లి, మే 18 ప్రభాతవార్త**

కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మరమ్మతులకు నిధులు మంజూరైన నేటికీ పనులు ప్రారంభించకపోవడంతో కళాశాల పునః ప్రారంభమయ్యేలోపు మరమ్మతు పనులు చేపడుతారా అనేది సందేహాస్పదంగా ఉంది. ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలను కోరుతూ ప్రిన్సిపాల్ అధ్యాపక సిబ్బంది అధికారులకు ప్రజా ప్రతినిధులకు విన్నవించిన క్రమంలో మరమ్మత్తుల కోసం 30 లక్షల రూపాయలు మంజూరైనట్టు సమాచారం. దేవుడు వరమిచ్చిన పూజారి అడ్డుపడిన చందంలో సంబంధిత కాంట్రాక్టర్ ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదు. ఎప్పుడు పనులు పూర్తి చేస్తారో తెలియాల్సి ఉంది.నేడు కార్పొరేట్ స్థాయి కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న క్రమంలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని లక్ష్యంతో ప్రిన్సిపల్ అధ్యాపక సిబ్బంది శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. దీని కనుగుణంగానే అధ్యాపక సిబ్బంది గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న క్రమంలో కళాశాలలో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఉన్న వనరులని వినియోగించుకుంటూ శక్తి వంచన లేకుండా సిబ్బంది చేస్తున్న కృషి మరువలేనిది. అయితేప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటులో నిధుల కేటాయింపు జరగకపోవడంతో నేడు కళాశాలల పరిస్థితి అధ్వానంగా తయారైంది ప్రభుత్వ కళాశాలలో చదివిందుకు విద్యార్థులు ఆసక్తి కనపరుస్తున్న మౌలిక వసతుల కల్పన విషయంలో నిధులు కేటాయింపులు జరగకపోవడం కళాశాలల పురోగతికి అడ్డంకిగా మారింది కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల కు సంబంధించి ఎనిమిది గదులలో వర్షపు నీరు కురవడంతో పాటు క్లాస్ రూమ్స్ లో ఎప్పుడు స్లాబ్ పై పెచ్చులు ఊడి పడతాయో తెలియని పరిస్థితి నెలకొంది ఇంటర్మీడియట్ విద్యకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల గదుల పై స్లాబ్ పెచ్చులు ఊడి ప్రమాదానికి సిద్ధంగా ఉంది.భారీ వర్షాలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ గదిలో పై స్లాబ్ పెచ్చులు ఊడి కూలిపోవడానికి సిద్ధంగా ఉంది.అంతేగాక మెట్ల పైన రేకులు పూర్తిగా పగిలిపోవడంతో వర్షపు నీరు గదుల్లోకి చేరుతుంది.ప్రిన్సిపల్ రూమ్ ఎదురుగా వరండాలో పై స్లాబ్ నుండి విద్యుత్ బల్బు గుండావర్షపు నీరు వస్తున్నడంతో ఆ నీరు అంతా గదుల్లోకి ప్రవహిస్తుంది.. ఇప్పటికైనా కాలేజీ మరమ్మతులకు సంబంధించి త్వరితగతిన పనులు ప్రారంభించి ప్రస్తుత విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. .1982వ సంవత్సరంలో ప్రారంభించిన జూనియర్ కళాశాల నేటికీ తరగనివిలువలతో ఇంటర్మీడియట్ విద్యకు ప్రత్యేక స్థానాన్ని సంతరించుకుంది. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు నేడు ఉన్నత పదవుల్లో పనిచేస్తున్నారు. ఈ విషయమై కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి మాట్లాడుతూవర్షం వస్తే పై స్లాబ్ లీకేజ్ వల్ల నీరు గదిలోకి చేరుతుందని,ఒక మెకానికల్ ఇంజనీరింగ్ గది మాత్రమే కాకుండా చాలా రూములు ఇదే విధమైన పరిస్థితి నెలకొంది అని అన్నారు.దీంతో విద్యార్థులకు అసౌకర్యంగా ఉందని,వీటిని బాగు చేసే నిమిత్తం ఉన్నతాధికారులకు తెలపడంతో పూర్తిఎస్టిమేషన్ నివేదికను అందజేశామన్నారు ఈ విషయంపై వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ను కలవడంతో సానుకూలంగా స్పందించడంతోపాటు. ప్రత్యేక నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అయితే కళాశాల ప్రారంభం కాకముందే మరమ్మతులు పూర్తి చేస్తే విద్యార్థులకు అందుబాటులో ఉంటుందన్నారు.

15 మంది తహసీల్దార్ల బదిలీలు ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్కొత్తగూడెం మే 18 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 15 మంది తహసిల్దార్లను బదిలిలు చేస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. దమ్మపేట తహసిల్దార్ గా భగవాన్ రెడ్డి అశ్వరావుపేటలో విధులు నిర్వహిస్తున్న కృష్ణ ప్రసాద్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో తాసిల్దారుగా వీరభద్రం నియమించారు సుజాతనగర్ కృష్ణ ప్రసాద్ నువ్వ నియమించారు ఇక్కడ ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్న శిరీషను బదిలీ చేశారు సుజాతనగర్ లో విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ శిరీష కు బూర్గంపాడు తాసిల్దార్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు అక్కడ విధులు నిర్వహిస్తున్న వివేక్ ను బదిలీ చేశారు కరకగూడెం తాసిల్దారుగా జి ప్రతాప్ ను కలెక్టరేట్ ఏవోగా తహసిల్దార్ అనంత రామకృష్ణను బదిలీపై నియమించారు ఇప్పటివరకు కలెక్టరేట్ ఏవోగా విధులు నిర్వహించిన రమాదేవిని బదిలీ చేశారు ములకలపల్లి తహసిల్దార్ గా పుల్లారావు నగర్ జగదీశ్వర ప్రసాద్ ను నియమించారు బదిలీ చేస్తూ కలెక్టరేట్లో ఆథరైజ్డ్ ఆఫీసర్గా నియమించారు కలెక్టరేట్లో ఆథరైజ్డ్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న రాజేంద్రనాథ్ ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు భద్రాచలంలో విధులు నిర్వహిస్తున్న గనియాను బదిలీ చేస్తూ ములకలపల్లి తాసిల్దార్ గా నియమించారు నరేష్ను మణుగూరు తాసిల్దార్ గా నిర్మించారు అక్కడే తాసిల్దార్ గా నియమించారు గా ఉన్న ముత్తయ్యను అదే మండలానికి తహసిల్దార్ గా నియమించారు వెంటనే విధుల్లో చేరి రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.